RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 231 | బుధవారం 19 - 03 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక
# కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుంది

- ★అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు.
- ★ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ★కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది.



హైదరాబాద్ : శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది. దీని పైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్‌ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా మిగతా..2 లో

# బీసీ సంఘాలు అలా చేయొద్దు..

- ●దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు.
- ●బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ సమావేశం నిర్వహించారు.
- ●59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి
- ●దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన.



హైదరాబాద్: పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

### రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన..

ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ మిగతా..2 లో

## మహా కుంభమేళాపై మోదీ మాటలకు నేను మద్దతిస్తాను



- ●కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మోదీ నివాళులర్పించలేదని ఆరోపణ
- ●సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశమివ్వాలన్న రాహుల్ గాంధీ
- ●విపక్షాలు తమ గళాన్ని వినిపించేందుకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని విమర్శ

ఢిల్లీ: మహా కుంభమేళా భారత సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రలను ప్రతిబింబించిందంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు తాను మద్దతు తెలుపుతున్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే, కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందినవారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని ఆయన విమర్శించారు. కుంభమేళాకు వెళ్లిన యువత దేశ ప్రధానమంత్రి నోట మరో మాట కూడా వినాలని భావించారని, వారికి ఉద్యోగాలు కావాలని మిగతా..2 లో


# 3 గ్రూపులుగా 59 కులాలు




- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
- ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
- 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా వర్గీకరిస్తూ బిల్లు

# ఎట్టకేలకు భూమికి చేరిన సునీత

- దాదాపు ఎనిమిది నెలల అనంతరం అంతరిక్షం నుంచి భూమికి చేరిన సునీతా
- బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక సురక్షితంగా భూమికి



## మా లక్ష్యమిదే..
# వాట్సప్ గవర్నెన్సుపై లోకేష్

- ★ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు
- ★ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని
- ★ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.
- ★ క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు.




అమరావతి, మార్చి 18: వాట్సప్ గవర్నెన్స్‌పై ఏపీ శానసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్ధం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించుకున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు.


మిగతా..2లో

# అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం
## చంద్రబాబు, పవన్ మధ్య సరదా క్షణాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని, సరదాగా గడిపారు. అరకు కాఫీకి విస్తృత ప్రాచుర్యం కల్పించేందుకు చంద్రబాబు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోంది. ఇప్పటికే పార్లమెంటులో అరకు కాఫీ కేఫ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. తాజాగా, ఏపీ అసెంబ్లీ ఆవరణలోనూ అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఇవాళ స్పీకర్ అయ్య న్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య సరదా క్షణాలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు స్వయంగా కాఫీ కప్ అందించగా పవన్ చిరునవ్వుతో స్వీకరించారు. చంద్రబాబు తదితరులు ఈ స్టాల్ లో ఉంచిన పలు అరకు కాఫీ ఉత్పత్తులను కూడా ఆసక్తిగా పరిశీలించారు. మిగతా..2 లో

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు..



- విమానాశ్రయం నుంచి నేరుగా సమీపంలోని ఎయిర్ ఫోర్స్ ఆడిటోరియానికి వెళ్లనున్నారు.
- ఢిల్లీలో టీడీపీ ఎంపీలతో చంద్రబాబు నాయుడు సమావేశం
- ఈ భేటీ సందర్భంగా రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులతోపాటు పలు ఇతర అంశాలపై ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించనున్నారు.

అమరావతి: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(మంగళవారం) ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా సమీపంలోని ఎయిర్ ఫోర్స్ ఆడిటోరియానికి వెళ్లనున్నారు. శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారులు కార్తికేయ, కునాల్‌ల వివాహ రిసెప్షన్‌కు చంద్రబాబు హాజరుకానున్నారు. అనంతరం అధికార నివాసానికి వన్ జన్‌పద్‌కు చంద్రబాబు వెళ్తారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీలతో చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. పార్లమెంటు సమావేశాలు తదితర అంశాలపై మిగతా..2లో

## అమరావతి పున:ప్రారంభం..
# ప్రధానికి ఆహ్వానం

- రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు.
- నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించనున్నారు.
- ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సీఎం నిర్ణయించుకున్నారు.



అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (మంగళవారం) సమావే శమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ( ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశమయ్యారు. ప్రధాని కార్యక్రమం కోసం స్థలం ఎంపిక ఇతర అంశాలపైనా సీఎం చర్చిస్తున్నారు. నవనగరాల్లో ఇంకా పనులు ప్రారంభిం చాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సీఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. కాగా.. ఇప్పటికే రూ.22 కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు నిన్న కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. మిగతా..2 లో

## అమరావతి పున:ప్రారంభం.. ప్రధానికి ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఓ కార్యక్రమంలో సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సీఎం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఏ సమయం బాగుంటుందనే దానిపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

### ఢిల్లీ షెడ్యూల్ ఇదే...

మరోవైపు ముఖ్యమంత్రి ఢిల్లీ షెడ్యూల్ కూడా ఖరారైంది. ఈరోజు (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లనున్నారు సీఎం. ఈరోజు రాత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబంలో జరిగే వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. రేపు (మార్చి 19) మధ్యాహ్నం గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి సమావేశంకానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకోనున్నాయి. 19న సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి తిరిగి వస్తారు. 20న అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. 20వ తేదీ రాత్రికి అమరావతి నుంచి తిరుమలకు వెళ్లనున్న సీఎం.. 21న తిరుమలలో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకుని అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ

59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజన

ఆయా గ్రూపులకు వేర్వేరు రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు

తెలంగాణ శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించింది. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. గ్రూపు-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలు ఉన్న గ్రూప్-2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని తెలిపారు. దశాబ్దాల పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఇన్నాళ్లకు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించామని ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని తెలిపారు. కమిషన్ నివేదికను మార్చకుండా ఆమోదించామని వెల్లడించారు.

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక
# కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుంది

మొదటి పేజి తరువాయి

లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మహా కుంభమేళాపై మోదీ మాటలకు నేను మద్దతిస్తాను...

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి తర్వాత లోక్ సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ అన్నారు. విపక్షాలు తమ గళాన్ని వినిపించేందుకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ స్పందించారు. సభలో ప్రధానమంత్రి లేదా మంత్రులు మాట్లాడుతున్నప్పుడు ఇతరులు మాట్లాడేందుకు అనుమతి ఉండదని, ఇదే విషయాన్ని రాహుల్ గాంధీకి చెప్పామని అన్నారు. కానీ మీడియా ముందుకు వచ్చి ఇలాంటి ప్రకటనలు చేయడం విడ్డూరమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి నిబంధనలు అర్థం కాలేదని ఆయన విమర్శించారు.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

ఎంపీలతో చంద్రబాబు నాయుడు చర్చించనున్నారు.రేపు(బుధవారం) కూడా ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. రేపు గేట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో చంద్రబాబు సమావేశం కానున్నారు. వివిధ రంగాల్లో ఏపీకి సహకారంపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందాలను సీఎం చంద్రబాబు కుదర్చుకోనున్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ నెలాఖరులో అమరావతి పనుల పున:ప్రారంభానికి మోదీని ఆహ్వానించనున్నారు. ఈ భేటీ సందర్భంగా రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులతోపాటు పలు ఇతర అంశాలపై ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించనున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కూడా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో కలవనున్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు బిజీబిజీగా ఉండనున్నారు.

# ఎట్టకేలకు భూమికి చేరిన సునీత

దాదాపు ఎనిమిది నెలల అనంతరం అంతరిక్షం నుంచి భూమికి చేరిన సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక సురక్షితంగా భూమిని చేరింది. అనంతరం వారిని హ్యూస్టన్ తరలించారు. ఎందుకంటే.దాదాపు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక ఎట్టకేలకు భూమికి చేరుకొంది. భారత కాలమానం ప్రకారం.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున 3.27గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ఇది దిగింది. అప్పటికే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు క్రూ డ్రాగన్‌ను వెలికితీశాయి. ల్యాండింగ్ అనంతరం వీరిద్దరిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు.అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అయితే వారికి ఈ వైద్య పరీక్షలు ఎందుకంటే.. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి, ఎముకల సాంద్రత రెండూ తగ్గిపోతాయి. అంతరిక్షంలో ఎముకలకు బరువు ఉండదు. అవి భూమిపై అనుభవించే అదే ఒత్తిళ్లకు లోబడవు కాబట్టి వాటి సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల ఎముకలు పెళుసుగా మారి, విరిగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేశారు.అలాగే గురుత్వాకర్షణ శక్తి లేకుంటే కండరాలు వేగంగా బలహీనపడతాయి. ఎముకలు భూమిపై కంటే చాలా వేగంగా కాల్షియం వంటి ఖనిజాలను కోల్పోతాయి. దీని ఫలితంగా ఎముకల సాంద్రత, కండరాల బలం తగ్గిపోతాయి. భూమికి తిరిగి వచ్చినప్పుడు ఇవి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయని వైద్యులు ఇప్పటికే వెల్లడించారు.వ్యోమగాములు 6 నెలల కంటే ఎక్కువకాలం అంతరిక్షంలో ఉంటే, వాళుభూమికి తిరిగి వచ్చినప్పుడు బోన్ ఫ్రాక్చర్ రిస్క్‌ను ఎదుర్కుంటారు. అలాగే వాళ్ల ఎముకల సాంద్రత తగ్గడం వల్ల వెన్నునొప్పి తదితర సమస్యలు ఎదురు కావచ్చునని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఎముకల సాంద్రతను పెంచడం కోసం వాళ్లకు 3 నెలల పాటు సప్లిమెంట్స్ ఇవ్వనున్నారు.మరోవైపు అంతరిక్షంలోకి వెళ్లి.. 8 ఎనిమిది రోజుల్లో తిరిగి వస్తారని అంతా అనుకున్నారు. కానీ వ్యోమ నౌకలో అంతరాయం ఏర్పడడంతో.. 8 నెలల అనంతరం వారు భూమిపై తిరిగి వచ్చారు. దీంతో అటు సునీతా విలియమ్స్, ఇటు విల్‌మోర్ కుటుంబ సభ్యులు వీరిని కలిసే క్షణాల కోసం ఎదురు చూస్తున్నారు.2024, జూన్ 5వ తేదీన ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక "స్టార్‌లైనర్"లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఇద్దరు వ్యోమగాములు వారం రోజులకే భూమికి చేరుకోవాల్సి ఉంది.అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. దీంతో వారిద్దరు దాదాపు 9 నెలలుగా ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. వారిని తిరిగి భూమ్మీదకు తీసుకొచ్చేందుకు నాసా స్పేస్ ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్‌ను ఐఎస్ఎస్‌కు పంపించింది. అది ఆదివారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది. దీంతో సునీతా, విల్మోర్‌ల రాకకు మార్గం సుగమమైన సంగతి తెలిసిందే.

# మా లక్ష్యమిదే.. వాట్సప్ గవర్నెన్సుపై లోకేష్

మొదటి పేజి తరువాయి

ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు.

### ఈనెలాఖరుకు 300 సేవలు

ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు.

### త్వరలోనే టీటీడీ సేవలు..

ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు.

### ఫోన్‌కే హాల్‌టికెట్స్..

ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే



వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.

### పూర్తి భద్రంగా డేటా..

కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చన్నారు.

### సీఎం లక్ష్యమిదే..

క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# బీసీ సంఘాలు అలా చేయొద్దు..

మొదటి పేజి తరువాయి

తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు.2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు.బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

### చట్టబద్ధత కల్పించాలి..

ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

### తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి..

'మొదటి విడతలో కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు% జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. ఈ కులగణన పునాది లాంటిది..



ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని అనుకునే వారి ట్రాప్‌లో పడకండి. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరే. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించండి. నేను మీకు మద్దతుగా నిలబడతా. గొర్రె కసాయిని నమ్మినట్లు బీసీ సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్దతు అడుగుతున్నారు. సర్వే చేసింది మేము , జనాభా లెక్కలు తేల్చింది మేము. కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

### దళితులకు అండగా ఉంటాం..

సుదీర్ఘమైన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇదని చెప్పారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 1960లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించిందని తెలిపారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగిందని అన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం..

'మేం అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీంకోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశాం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. న్యాయనిపుణులను సంప్రదించి వన్‌మెన్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. వన్‌మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించాం. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారు. 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం. రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నాం ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# 3 గ్రూపులుగా 59 కులాలు




మొదటి పేజి తరువాయి

ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు శాసనసభ ఆమోద ముద్ర వేసింది. 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా వర్గీకరిస్తూ బిల్లు ఆమోదించారు. గ్రూప్-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలున్న గ్రూప్-2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్లు, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో ఏ ఒక్కరికీ అన్యాయం జరకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారన్న ముఖ్యమంత్రి తాను సీఎంగా ఉన్నప్పుడు సమస్య పరిష్కారం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సులు చేసిందని వెల్లడించారు.ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించిందని, దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని, దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని అన్నారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించిందని తెలిపారు.సభ్యులకు సీఎం కృతజ్ఞతలు : సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించామని అన్నారు. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించామని, మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించామని, కమిషన్ ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించిందని వివరించారు. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించామని, 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని, 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు."ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉన్నప్పుడు సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోంది. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చింది."- రేవంత్ రెడ్డి, సీఎం

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 19 - 03 - 2025

# నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతం చేయాలి



**భువనగిరి ,మార్చ్ 18 తెలంగాణ సేన న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను, వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ ల కు,యమ్ పి ఓ ల తో ఇందిరమ్మ ఇండ్లు, త్రాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్అర్ఎస్, ల పై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్ -1 ,ఎల్ -2 ,ఎల్ -3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్కజ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.పన్ను వసూళ్లను ఖచ్చితంగా చేపట్టాలని సూచించారు. వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకు లో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని, ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డి.ఆర్.డి.వో నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు టి. నాగేశ్వర రావు, ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు

**టీచర్ నరేందర్ సేవలు అభినందనీయం - డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్**



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారం నాడు తెలుగు భాష సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు..తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమొంటోలు,పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు,విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ ను అభినందిస్తూ , పిల్లల అబివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు.తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని,తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు.తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ.ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అబివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు.పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు,విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని,ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది.అని తెలిపారు.పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది.తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ - కాంగ్రెస్ నాయకులు గొడవలు తప్పు అభివృద్ధి ఏది

**కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్.ఈజిఎస్ 200 వందలకోట్ల పై వివరణ ఇవ్వాలి**

**2 వందలకోట్ల నిధుల దుర్వినియోగం పై కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజలతో చర్చకు సిద్ధమా**

**బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత**




**ఏటూరునాగారం : తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 17 :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ, ములుగు నియోజకవర్గం లో నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల పల్లెలలో గ్రామీణ ఉపాధిపథకం ద్వారా సీసీ రోడ్ల క్యూరింగ్ లేదు, రోలర్ లేదు ఇంజనీరు లేరు, ప్రభుత్వఅధికార్లు లేకుండా ఇష్టం వచ్చినట్టు పోషినా నాయకుల అవినీతి, అక్రమాలు నుండి ఒక్కరిని ఒక్కరు కాపాడు కోవడం కోసం రెండు పార్టీ లు ఏకమై మేము కొట్టినట్టు చేస్తే మీరు ఏడ్చినట్టు చెయ్యండి అని కాప్రామేజి పద్దతిలో ధర్నా చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 200 వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే మీరు చేసిన అవినీతి అక్రమాలపై ప్రజలతో చర్చకు సిద్ధం మా అన్నారు. ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలను రెచ్చగొట్టి పంచాయతీ ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే కాంగ్రెస్, బిఆర్ఎస్ ఆడుతున్నా నాటకమని అన్నారు. అదేవిదంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కలిసి ఆర్థిక వనర్ల సమాకుర్చుకొని అక్రమ సంపాదన కోసమే ఏటూరునాగారం కరకట్ట చుట్టూ ఇసిక తీసి గ్రామపంచాయతీ నే పూర్తి గా లేకుండా చెయ్యాలని చుసిన కాంగ్రెస్, తెరాస నాయకులు ఏటూరునాగారం గ్రామ ప్రజలకు కానీ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అవసరమా అన్నారు. అదేవిదంగా కొండాయి బ్రిడ్జి 6 కోట్ల రూపాయలు తో బ్రిడ్జి నిర్మిస్తే 6సంత్సరాలు కూడా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు ప్రయాణం చెయ్యకుండానే బ్రిడ్జి కూలి పోవడానికి కారణం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల అక్రమంగా సంపాదన కోసం బ్రిడ్జి కింద ఇసిక తియ్యడం వలన కూలిపోయిందని ఇట్టి మాట నిజమా కదా అన్నారు. కొండయి లో వరదల కారణంగా పేద ప్రజలు వరదల వల్ల 8 మంది చనిపోయారు. ఇలా చనిపోవడానికి కారణం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల వలన కదా అన్నారు. ఇప్పటికైనా మైదాన ప్రాంత నాయకుల జెండాలు మోసుకుంటూ జేజేలు కొట్టుకుంటూ మనప్రాంత అభివృద్ధి కీ అడ్డుకట్ట వెయ్యకుండా చూడాలని కాంగ్రెస్ తెరాస నాయకులకు తెలియచేస్తున్నా అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలను ఓట్లగానే చూస్తున్నా కాంగ్రెస్, తెరాస పార్టీలు మన ఏజెన్సీ ప్రాంతాలకు అవసరమా అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు వరం

**6 వేల కోట్ల తో పథకం ప్రారంభం**

**బిసి సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**





**భువనగిరి ,మార్చ్ 18 తెలంగాణ సేన న్యూస్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం వరం లాంటిదని బిసి సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మూతి శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు.యువత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న పథకం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ యువత జీవితాలలో వెలుగులు నింపేందుకు, పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా "రాజీవ్ యువ వికాసం" ను అమల్లోకి తెచ్చిందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి పథకం ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల కు రుణం మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం గా అభివర్ణించారు. అందుకు గాను ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్ ఫోటో,మొబైల్ నెంబర్, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం చేసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసానికి మార్చి 17 నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాటగిరి-1 లో లక్ష రూపాయల వరకు రుణం పొందితే 80 శాతం రాయితీ, క్యాటగిరి రెండు లో రెండు లక్షల వరకు సహాయానికి 70 శాతం రాయితీ, మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని శ్రీకాంత్ వివరించారు. పాలన ప్రక్షాళన పారదర్శకత తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకే పథకాలు ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆరంభించడం జరిగిందని పేర్కొన్నారు .ప్రభుత్వం రాబడి ఆదాయం తగ్గిన ,అప్పులు పెరిగిన ధైర్యంతో ముందడుగు వేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ యువత ఉపాధికి సన్నద్ధమైందని అన్నారు. గత ప్రభుత్వం యువతను పట్టించుకోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగిందని, యువత నష్టం జరగకూడదని తమ ప్రభుత్వం 6000 కోట్ల ప్రణాళికతో రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. 50 వేల నుంచి 4 లక్షల వరకు రాజీవ్ యువ వికాసం రుణాలు అందజేయడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి నాలుగు నుంచి ఐదు వేల మందికి ఉపాధి కలిగించే అవకాశం ఉందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు ఆన్లైన్ దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చని ఏప్రిల్ 6 నుంచి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల మందులు ఉంటుందని జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలనే లక్ష్యంతో ప్రజల పథకంగా దీనిని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని శ్రీకాంత్ కోరారు.

# మాట ప్రకారం బిసి బిల్లు

**పార్లమెంటులో ఆమోదించేందుకు బిజెపి ఎంపీలు కృషి**

**కులాల వారీగా జన గణన దేశానికే ఆదర్శం**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**భువనగిరి,మార్చ్ 18 తెలంగాణ సేన న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన ఘనత తమ పార్టీదేనని, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో జన గణన చేశారు , ఎన్నడు లేని విధంగా శాస్త్రీయంగా కుల గణన చేసిన తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రులు పనిచేసి బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సాధించినట్లు వెల్లడించారు.ప్రజల ఆకాంక్ష కలుగును గా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతున్నట్లు స్పష్టం చేశారు.అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం బీసీ బిల్లును,రాష్ట్రంలోని బిజెపి కి చెందిన ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రి మోదీ అపాయింట్మెంట్ తీసుకొని, పార్లమెంటులో 2/3 వంతు మెజారిటీతో ఆమోదింప చేయడానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడుతూ వారి అభివృద్ధిపై తమ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వివరించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏ బి సి డి ప్లాను అమలు చేయాలని కోరారు.సీఎం బీసీ కుల గణన చేసి అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి పట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు వృద్ధి చెందడానికి పట్టుదలతో పని చేస్తున్నట్లు అర్థమవుతుంది అన్నారు.దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో కులలవారీగా జనగణన కాలేదు అని ఇప్పుడు కులగణన ను శాస్త్రీయ పద్ధతులు చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి తమ పార్టీ మాటకు కట్టుబడింది అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితు బాగా లేనందువల్ల ముఖ్యమంత్రి 30, 40 సార్లు కేంద్ర మంత్రులను కలవడానికి వెళ్లడం జరిగింది అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి అని తెలంగాణ ప్రజలు గమనించాలి వివరించారు.పక్క రాష్ట్రంలో పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తూ క్రిమినల్ రైడ్స్ తీసుకొస్తున్నారు అని, తెలంగాణలో పట్టుదలతో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేయడం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి అర్థం చేసుకోవాలని కోరారు.అభివృద్ధి పట్టని డబ్బులు ఇంజన్ సర్కార్లు అభివృద్ధి వైపు చూడకుండా ఔరంగాజేబు టుబు ను తీద్దామా ,క్రిమినల్ రైడ్ చేద్దామా అంటూ డబ్బులు ఇంజన్ సర్కార్ ల తీరు ఉన్నట్లు ఎంపీ ధ్వజమెత్తారు. భారతదేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెబుతూ, దేశవ్యాప్తంగా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే బాగుంటుంది అంటున్న ఈరోజు మహారాష్ట్రలో చూస్తే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి వైపు చూడకుండా ఔరంగజేబు ట్రబులు తీద్దామా క్రిమినల్ రైడ్ చేద్దామా అని ఆలోచనతో ముందుకు పోతున్నటు వంటిది ఈ డబ్బులు ఇంజన్ సర్కార్ అని దుయ్యబట్టారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**హైదరాబాద్ తెలంగాణ సేన :** మాజీ ఇల్లందు ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య గారు ఈరోజు మర్యాద పూర్వకంగా కలసి ప్రజా సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు గుమ్మడి నర్సయ్య భేటీ అయ్యారు..సీఎం వారి ఆరోగ్య వివరాలు మరియు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యలను గత ఎన్నో ఏళ్లుగా అసెంబ్లీలో తమదైన శైలిలో ఒక శాసన సభ్యునిగా పోరాటం చేసిన గుమ్మడి నరసయ్య గారు మాకు ఎప్పటికీ గుర్తుండి పోతారు వారు నిస్వార్ధ సేవకులు ప్రజలకు కావలసిన దానిపైన తప్ప వ్యక్తిగతంగా ఎప్పుడూ ఎవరిని అడగలేదు అందుకే కమ్యూనిస్టు నాయకులు అంటే నాకు గౌరవం గుమ్మడి నరసయ్య తో పాటు ఇతర కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు నన్ను ఎప్పటికైనా కలవ వచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, డాక్టర్ అనసూయ సీతక్క, వేం నరేందర్ రెడ్డి సీఎం సలహాదారు, రామచందర్ నాయక్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్, డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్యే, తదితరులు ఉన్నారు.

## స్వయం పరిపాల దినోత్సవం వేడుకలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణం యందు జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు స్వయం పరిపా దినోత్సవం నిర్వహించగా పిల్లలు ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు వారి నైపుణ్యాన్ని బోధించడంలో ఉత్సాహం తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు ప్రపంచానికి అతి విలువైనది విద్య విద్యతో అనేక మార్పులు చైతన్య బాటలు మానవ జీవితం కి ఉపయోగం ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉన్న పిల్లలు తరగతులలో తమ నైపుణ్యాన్ని బోధించడం మా ఉపాధ్యాయులందరికీ ఆనందం వ్యక్తపరుస్తూ పిల్లలు మంచి భవిష్యత్తులో ఉండాలని ఆశించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు 45 మంది విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ఆర్ జె డి బి. చందన డి ఇ ఓ ఆర్ శ్రావణి ఎం ఈ ఓ జి కళ్యాణి హెచ్ఎం పి రిత్విక్ లు మరియు పోడెం కాంతారావు అరుణకుమారి రాజేష్ వాణి శౌరి అసంతిణ సురేష్ కుమార్ రవీందర్ రెడ్డి స్వామి మల్లయ్య స్వరూప సుజాత నిర్మల పద్మ శ్రీలత కృష్ణ య్య రాజమౌళి, రమేష్, న్యాయ నిర్ణీతలుగా కోడం సాంబయ్య రవి దివ్య లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు చలిగంటి కొమురయ్య వారి సేవలను మరువలేము

**మాజీ ఎమ్మెల్యే పెద్ది**




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి లి సుదీర్ఘకాలం పత్రిక వృత్తిలో నిబద్ధత కలిగిన సీనియర్ జర్నలిస్టును కోల్పోవడం బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి సీడీపీవో ప్రేమలత




**ఏటూరునాగారం : తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 17 :** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యంలో, ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు.మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా. రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ప్రాజెక్టు ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కొమరగిరి సామ్రాజ్యం, ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకటయ్య, నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, హరికృష్ణ, రాజు, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ



**కన్నాయిగూడెం : తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 17 :** ఈరోజు కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో పదవ తరగతి పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు, పెన్సిల్స్ పంపిణి చేయడం జరిగిందన్నారు. కన్నాయి గూడెం మండల యువ నాయకుడు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదువుతున్న టెన్త్ క్లాస్ పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు ఎంతో ఉన్నత సాయికి రావాలని, అదే విధంగా మంచి జమార్కులు సాధించి మన కన్నాయిగూడెం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ స్కూలు పేరు కూడా తీసుకురావాలన్నారు. అదేవిధంగా మీరున్నత స్థాయికి ఎదగాలని మా వంతు సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ల ప్రశాంత్, దుర్గ, మహేందర్, జనగాం కిరణ్, జనగాం శనేస్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ లైబ్రరీ ప్రారంభం

**విద్యార్థులు విద్యలో రాణించాలి డీ ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి**




**గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బురుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ మరియు టి వై ఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఇంగ్లీష్ ల్యాబ్ మరియు లైబ్రరీని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు వార్షిక పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలని, అదేవిధంగా జీవితంలో ఒక మంచి లక్ష్యం పెట్టుకొని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఫాస్ట్ ప్రసిడెంట్ సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రఫీక్, అర్జున్, కవిత, ప్రసన్నలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, స్వామి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలన అంటివి మీ అభివృద్ధి పాలన ఏంటో చెప్పాలి

**వ్యక్తిగత దూషణలు కాదు అభివృద్ధిపై వివరణ ఇవ్వండి**

**గిరిజన గ్రామాలలో ప్రజలు త్రాగు లేక సాగు లేక అల్లాడుతున్నా పట్టించు కోరా**

**కాంగ్రెస్ మోసాలు మా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పటి కప్పుడు నిలదీస్తూనే ఉంటుంది**

**ములుగు జిల్లా లో మీ అభివృద్ధి అడిగి నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తారా**

**ఆరు మోసాల పేరుతో గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో తగిన గుణపాఠం చెబుతారన్నారు**



**ఏటూరునాగారం : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష అధ్యక్షతన పత్రికా, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలి కన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయినారు. కానీ వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని, నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగిందని దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పై ప్రశ్నించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ను కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు విమర్శించడం హేయమైన చర్యగా భావించారు. కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు తో ఉపాధి పొందిన మీకు ఆయనను అనే హక్కు లేదని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఇర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నుండి కార్పోరేషన్ చైర్మన్ పదవి కొరకు ఆశ పడుతూ అత్యుత్సాహంతో స్థాయి మరిచి మాట్లాడుతున్నాడని హెచ్చరించారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేంధర్ బినామీగా అవతారమెత్తడంతో మూలాలు మరిచి మితిమీరిన ప్రేలాపన చేయడం పై హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలదిస్తే కూడా మండల స్థాయి నాయకులే ఈ విధంగా ప్రశ్నించే గొంతుకను అణిచివేతకు గురి చేస్తున్నారంటే హామీల ఎగవేతకు మీరే నిదర్శంగా కనపడుతున్నారనేదీ స్పష్టంగా తేటతెల్లమౌతుందని మండల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం, మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని, ఆరు మోసాల పేరుతో గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో తగిన గుణపాఠం చెబుతారన్నారు వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, %ూాజూ% చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ , మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఈసం రామ్మూర్తి,జాడి భోజరావు,సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వాలీ బాబా,కావేరి చిన్నికృష్ణ,దేవులపల్లి సమ్మయ్య,కాళ్ల రామకృష్ణ, గ్యారే ఆనందు,మాధరి రాంబాబు,ఆతుకూరి రాంబాబు,బట్టు రమేష్, చాపెల్లి చంద్రమౌళి, వావిలాల ముత్తయ్య,నాగసాగర్, ఎండి ఖలీల్,కొండగుర్ల తిరుపతి,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, నారా ప్రశాంత్,ఆకునూరి యశ్వంతు,సునావత్ భరత్,వావిలాల కిషోర్, భాష శరత్,కటుకూరి రాకేష్ రాము,రంజిత్,వంశీ,తాళ్ల పెల్లి మోహన్,పాలకుర్తి విజయ్, బట్టు కొమురయ్య,ఉప్పల బాలకృష్ణ,హరిరాజు,అంతటి సతీష్,సోదారి రమేష్, జూపాక నవీన్,వావిలాల రామ్ నర్సయ్య బూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలింకో పరికరాల పంపిణి సద్వినియోగపరుచుకొని విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు అనగా 18.03.2025 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. అలిటంకో కంపెనీ దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేయడం ద్వార దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు మరియు ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా మరియు పంపిణీని ప్రోత్సహించడం, ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడం ద్వారా దివ్యాంగులకు సాధ్యమైనంతవరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లాలో, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపు ను తేది. 24.08.2024 రోజున నిర్వహించడం జరిగింది. మొత్తం 115 %జఘాచీ% పిల్లలు హాజరు కాగా అందులో 94 విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపిక కావటం జరిగింది. ఈ యొక్క ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 %జఘాచీ% పిల్లలకు మొత్తం 202 పరికరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర %డ% కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో అంకితభావంతో పనిచేయాలని ఐఇఆర్పిలను, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పిలను,స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ యొక్క ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను ఉపయోగించుకుంటూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఐఆర్పిల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు ఫిజియోథెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు. జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,ఈరోజు పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పిలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిను పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా వారి యొక్క విద్యా సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇన్చార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాలను నిషేధిస్తూ ఇచ్చిన సర్క్యులర్ ను వాపస్ తీసుకోవాలి

**భవిష్యత్ కార్యాచరణ కోసం సమావేశం ఐన విద్యార్థి నేతలు**



**హైదరాబాద్ /ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేయడానికి నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ చర్యలను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ లో మంగళవారం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. తక్షణమే సర్క్యులర్ ను వాపస్ తీసుకోవాలి అని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక,సాంస్కృతిక ,ఆర్థిక,రాజకీయ అంశాలల్లో అన్యాయం జరిగితే ఉస్మానియా యూనివర్సిటీ స్పందిస్తుంది అని అన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారు అనే కనీస అవగాహన లేకుండా ఓయూ వి.సి. నిర్ణయాలు చేయడం తన యొక్క అజ్ఞానాన్ని తెలుపుతుందని అన్నారు. ఓయూ అభివృద్ధి కోసం, ఓయుకి నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమిస్తున్నాయని,కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి యూనివర్సిటీ అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీలో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీచర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని , విద్యా సదుపాయాలు , వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని అన్నారు. గత ఐదు నెలల వి.సి పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యంగా విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని పోతే వారిని అమానుషంగా అరెస్టు చేపించి, వారిపై కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. ఓయూ వి.సి అంటే విద్యార్థులకు , ప్రొఫెసర్లకు,నాన్ టీచింగ్ స్టాఫ్ కి అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి తానొక కార్పొరేట్ కంపెనీ సి.ఈ.ఓ గా వి.సి వ్యవహరిస్తున్నారని అన్నారు. ఓయూ అభివృద్ధికి బడ్జెట్ కి నిధులు కేటాయించి, విశ్వ విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరుతుంటే దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వి.సి ల ద్వారా ఇటువంటి అణిచివేత చర్యలకు దిగుతుందా అనే సందేహాలు విద్యార్థులలో కలుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానం ఐతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓయూ విద్యార్థుల పోరాటానికి జర్నలిస్టులు, న్యాయవాదులు, ఓయూ పూర్వ విద్యార్థి నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సర్కులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మంగళవారం డైట్ టెండర్లు

**9 నెలల తర్వాత డైట్ టెండర్ నేడు ఫైనలైజేషనా**

**ఆరోపణలు ఎదు ర్కొంటున్న వారికే నిధుల చెల్లింపు ఎలా?**

**అన్నీ తానై వ్యవహరిస్తూ చక్రం తిప్పుతున్న వైనం**

**9 నెలలుగా టెండర్ ఆలస్యమునకు ప్రధాన కారణం ఇదే!**




**తెలంగాణ సేన న్యూస్ :** నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో 9 నెలల తర్వాత ఆలస్యంగా వీలైతే మంగళవారండైట్ టెం డర్ల ను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుప త్రి (జిజిహెచ్) లో ఎన్నో రోజులుగాఎదురు చూ స్తున్న డైట్ టెండర్లను వారిష్టానుసారంగా, వ్యవ హరిస్తూ టెండర్ దారు లకు పూర్తి సమాచారం తెలియకుండానే నేడు (మంగళవారం మధ్యా హ్నం) ఫైనలైజేషన్ చేయ డానికి సిద్ధం చేశారు. మరి ఎందుకు ఇంత ఆలస్యం ఏం జరిగింది..? ఈ టెండ ర్లను ఫైనలైజ్ చేయడానికి ఎందుకు ఇంత సమయం తీసుకోవాల్సిన అవసరం వచ్చింది. అనే ప్రశ్న జిల్లా లో చర్చనీ అంశమవు తుంది. ఈ డైట్ టెండర్లు గత సంవత్సరం జూలై, ఆగస్టు నెలలోని పూర్తి కావలసి ఉండగా నేడు పూర్తి చేయడం వెనకాల అసలు ఆంతర్యము ఏమి టి? ఇందుకు ప్రధాన కారణం ఏమిటి?జీజీహెచ్ లో డైట్ దర్లు 2024 జులై 12 న ప్రారంభం కాగా.. ఆగస్టు నెలలో 22 న స్క్రూటీని చేయడానికి నిజామాబాద్ జిజిహెచ్ నుంచి బదిలీ అయిన ఏడి... జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే టెండర్ల కార్యక్రమంలో పాల్గొనడం కోసం మెరుపు 9 నెలల తర్వాత నేడు(మంగ ళవారం) ఫైనలైజేషన్ చేయడానికి సిద్ధమ య్యారు, అసలు దీని వెన కాల ఏం జరుగుతుంది అనేది ప్రశ్నగా మారింది.

**తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న టెండర్ దారుడికి కోట్ల రూపాయల బిల్లు చెల్లింపు**

వాస్తవానికి ఇతరుల పేరు మీద టెండర్ దక్కించు కొని డైట్ టెండర్ వ్యవ హారం నడిపిస్తున్నాడని గతంలో తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ ఇటీవల సుమారు 8 నెలలకు సంబంధించి కోట్ల రూపా యల నిధుల చెల్లింపు జరగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డైట్ టెండర్ల ప్రక్రియ నుంచి అన్ని విషయాల్లో అన్ని తానే వ్యవహరిస్తూ గోల్మాల్ చేస్తున్నప్పటికీ రాజకీయ నాయకుల అండదండలతో రాను అనుకున్నది సాధిస్తున్నా డు. నాణ్యమైన భోజనం అందించడలేదని పలు పలు సందర్భాలలో ఆరోపణలు ఉన్నప్పటికీ కూడా ఆయనకు చెక్కు చెల్లింపు చేయడంపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా అసలు టెండర్ దారుడు కాదు అని ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు తెలిపిన ఆయనకు చెక్కును ఏ విధంగా చెల్లింపు చేశారు అనేది ప్రశ్నగా మారింది ఆరోపణలు ఉన్న వ్యక్తికి బిల్లు ఏ విధంగా చెల్లింపు చేశారని జిల్లా అధికా రులను జిల్లా పరిషత్ ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. నేడు జరిగే డైట్ టెండర్ల లో కూడా అతనికే టెండర్ దక్కేలా అన్ని సిద్ధం చేసినట్లు సమాచారం. ఎట్టకేలకు అతనికే టెండర్ దక్కుతుందా చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే మరి.

## జీపీ బకాయి వేతనాలను అందించాలి






**మహబూబాబాద్ టౌన్ తెలంగాణ సేన న్యూస్ మార్చి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 60వేల సిబ్బందికి మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం 106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు లిమహబూబాబాద్ అడిసినల్ కలెక్టర్ లెనిన్ తెపోత్సవ్ కు వినతి పత్రం ఇచ్చి అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల మొదటి తారీఖున గ్రామపంచాయతీ ఉద్యోగులకు వేతనాలు అందిస్తానని ఇచ్చిన హామీ విస్మరించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలో ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు జీపీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని కోర్టు ధిక్కరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ పెరిగిన జనాభా అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రాములు, శ్రీహరి, వెంకన్న, బిక్షపతి, సురేష్, రంగయ్య సంతోస్ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన అడిసినల్ కలెక్టర్ ప్రభుత్వం కు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

## జన్నారం మండల బీసీ నాయకులారా !

**తెలంగాణ సేన :** మన బీ సీ సంఘాల తరపున గత 3 సం. లుగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పోరాటం ఫలించి నిన్న 17 మార్చి 2025 న మన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మంత్రులకు ఎం పీ లకు, ఎం ఎల్ ఏ లకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ రేపు 19 మార్చి 2025 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు బొక్కల దవాఖానా ఎదురుగా పురుషోత్తం ప్రింటింగ్ ప్రెస్ వద్ద కృతజ్ఞత సభ కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమానికి మన బీసీ నాయకులు ప్రతి ఒక్కరూ ఒక ఐదుగురు బీ సీ లను గ్రామాల నుండి తోలుకొని రాగలరు. కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయగలరు. జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ చెర్లపల్లె 9908304154.

## శీలం వెంకటరత్నం సేవలు ఎంతో గొప్పవి



**బన్సీలాల్ పేట్ తెలంగాణ సేన న్యూస్, మార్చి 18 :** భోలక్ పూర్ లోని ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ శీలం వెంకటరత్నం అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారని అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులు కే. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వెంకటరత్నం జ్ఞాపకార్థం ఆయన సతీమణి శీలం భూలక్ష్మి, కుమారుడు శీలం ఎల్లేశ్వర్ లు మంగళవారం బన్సీలాల్ పేట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. పరీక్షలలో ప్రతి ఒక్కరు పాస్ కావాలని వారికి ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేయాల్సిందే ఎందుకంటే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వేళకు భోజనం చేయాలి. అలాగే సరైన వ్యాయామం లేదా శారీరక శ్రమ కూడా ఉండాలి. అప్పుడే మనకు రోగాలు రాకుండా ఉంటాయి. అకస్మాత్తుగా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటాం. అయితే వ్యాయామం విషయానికి వస్తే అన్నింటిలోనూ వాకింగ్ ను ఉత్తమమైన వ్యాయామంగా చెప్పవచ్చు. దీన్ని ఏ వయస్సు వారైనా చేయవచ్చు. ఇందుకు డబ్బు వెచ్చించాల్సిన పనిలేదు. వాకింగ్ అనేది సహజసిద్ధమైన తేలికపాటి వ్యాయామం. ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది వ్యాయామం చేయడం లేదు. కానీ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వాకింగ్ చేయాలని వైద్య నిపుణుల చెబుతున్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఎన్నో లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

### గుండె పనితీరు..

రోజూ వాకింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. రోజూ వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. షుగర్ ఉన్నవారికి వాకింగ్ ఉత్తమమైన వ్యాయామం అని చెప్పవచ్చు. వాకింగ్ చేయడం వల్ల ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసు బారి విరిగిపోయే రిస్క్ తగ్గుతుంది. వృద్ధాప్యంలోనూ ఎముకలు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి. కనుక రోజూ వాకింగ్ చేయాల్సి ఉంటుంది.


### బరువు తగ్గేందుకు..

బరువు తగ్గాలనుకునే వారు లేదా బరువును నియంత్రణలో ఉంచాలనుకునే వారు రోజూ వాకింగ్ చేస్తే మంచిది. 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తే ఏకంగా 100 క్యాలరీలను కరిగించవచ్చు. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఉత్తమమైన వ్యాయామం కోసం చూస్తుంటే వారికి వాకింగ్ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇక వాకింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

### వాపులు, నొప్పులు తగ్గుతాయి..

వాకింగ్ చేయడం వల్ల కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాలు పట్టుకుపోయి నొప్పులు వచ్చే వారు వాకింగ్ చేస్తుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. దీంతో కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. వాటి వాపులు, నొప్పులు తగ్గుతాయి. అదేవిధంగా వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా పెరుగుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. వాకింగ్ చేయడం వల్ల మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీని వల్ల వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చని అంటున్నారు. వాకింగ్ చేస్తే నలుగురితోనూ సంబంధాలు మెరుగు పడుతాయి. సమాజంలోని ఇతర వ్యక్తులతో సత్సంబంధాలను నెలకొల్పవచ్చు. అలాగే వాకింగ్ అనేది చాలా తేలికపాటి వ్యాయామం కనుక ఎవరైనా దీన్ని చేయవచ్చు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం. గువ్వలా ఎగరాలనీ నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా ఆ రెక్కలు!

## ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.

## సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

## మార్పునకు సిద్ధంగా

ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాముల కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

## గాసిప్ ఓ నెగెటివ్

గాసిపింగ్ అన్నది ఓ నెగెటివ్ వైబ్రేషన్ అంటాడు 'గుడ్ వైబ్స్' పుస్తక రచయిత వెక్స్ కింగ్. ఒక మనిషిని చూస్తే లేదా వాళ్ల చుట్టుపక్కల ఉంటే ఎలాంటి అనుభూతి కలుగుతుంది అనేదే వైబ్ అన్నమాట. అక్కడ మంచి వైబ్ ఉంది బ్రో అని కొన్ని ప్రదేశాల గురించి చెప్పినా అదే అర్థం. మనం తినే ఆహారానికీ, మన ఆలోచనలకూ కూడా ఈ వైబ్ ఉంటుందంటాడు రచయిత. అందులో, గాసిప్.. అంటే ఒకరి గురించి లేనిపోనివి మాట్లాడుతూ ఉండటం, ప్రచారం చేయడంలాంటివి బ్యాడ్ వైబ్ లేదా నెగెటివ్ వైబ్ కిందికి వస్తుందంటాడు. నిజంగానే కూడా గాసిపింగ్ చేయడం అన్నది అస్సలు మంచి విషయం కాదు. వ్యక్తుల పరోక్షంలో వారి గురించి మాట్లాడటం ఆఫీసుల్లో ఒక్కొక్కసారి మనకు ఇబ్బందుల్ని తెచ్చిపెట్టే అవకాశం ఉంది. నలుగురిలో మెదిలేటప్పుడు హుందాగా మన పని మనం చేసుకుపోవడమే తప్ప ఇలాంటి ప్రచారాల్లో తలదూర్చకపోవడమే మంచిది. ఒకవేళ అలాంటి సందర్భం ఎదురైనా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. మన పై అధికారి లేదా సహచరులు మనల్ని ఇబ్బంది పెట్టేలా మాట్లాడితే నేరుగా వారితోనే దాన్ని చర్చించండి. అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో కనుక్కొనే ప్రయత్నం చేయండి. మీ అభిప్రాయమూ చెప్పండి. అలా కాకుండా మీ ఫీలింగ్స్ ఇతరులతో పంచుకుంటే అది వక్రమార్గంలో వారికి చేరి, అపార్థం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది.

# ఈ చిట్కాలను పాటిస్తే.. ఎంతటి గార పట్టిన దంతాలు అయినా తెల్లగా మారాల్సిందే..!

దంతాలు తెల్లగా మెరిసిపోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ కొందరికి దురదృష్టవశాత్తూ చిన్నతనం నుంచే ఫ్లోరోసిస్ సమస్య ఉంటుంది. కొందరికి మాత్రం సరిగ్గా దంతాలను తోమకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. అయితే నిత్యం పలు చిట్కాలను పాటించడం ద్వారా ఎంతటి పసుపు రంగులో ఉండే దంతాలను అయినా సరే తెల్లగా మార్చుకోవచ్చు. తెల్లగా ఉండే దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, నలుగురిలోనూ ఎలాంటి జంకు లేకుండా నవ్వేలా చేస్తాయి. దంతాలు తెల్లగా మారాలంటే పాటించాల్సిన ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.


## ఆయిల్ పుల్లింగ్..

పూర్వకాలంలో మన పెద్దలు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతిని ఎవరూ పాటించడం లేదు. కానీ దంతాలు, నోరు, చిగుళ్ల ఆరోగ్యానికి ఆయిల్ పుల్లింగ్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో అణువణువూ ఆ నూనెను తిప్పుతూ పుక్కిలించాలి. ఈ విధంగా రోజూ చేయాలి. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను, క్రిములను తొలగిస్తాయి. దీంతో నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తొలగిపోతుంది. అలాగే దంతాలపై పేరుకుపోయి ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. చిగుళ్లు కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

## బేకింగ్ సోడా, నిమ్మరసం..


బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవాలి. ఇది సహజసిద్ధమైన పేస్ట్‌లా పనిచేస్తుంది. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. దంతాలపై ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారుతాయి. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను ఉపయోగించి కూడా దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. ఇందుకు గాను మార్కెట్‌లో లభించే యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడాలి. మనం కర్రను మండించగా వచ్చే బొగ్గును వాడకూడదు. మార్కెట్‌లో మనకు ప్రత్యేకంగా యాక్టివేటెడ్ చార్ కోల్ లభిస్తుంది. దీన్ని పొడిలా చేసి నీటితో కలిపి పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలు తెల్లగా మారుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది.

## పసుపు, ఉప్పు, ఆవనూనె..



పసుపు, ఉప్పు, ఆవనూనెలను సమాన బాగాల్లో తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవచ్చు. ఈ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోటి దుర్వాసన నుంచి విముక్తిని అందిస్తాయి. దంతాలపై ఉండే పాచి, గారను తొలగించి దంతాలు తెల్లగా మారేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని ఉపయోగించాక శుభ్రంగా నోటిని కడుక్కోవాలి. లోపలికి మింగకూడదు. అలాగే దంతాలను తెల్లగా చేయడంలో స్ట్రాబెర్రీ, బేకింగ్ సోడా మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. ఒక స్ట్రాబెర్రీని బాగా నలిపి పేస్ట్‌లా చేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ మిశ్రమంతో దంతాలను తోముతూ ఉంటే కొద్ది రోజుల్లోనే దంతాలు తెల్లగా మారుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. నోరు, చిగుళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్‌స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్‌స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.



# వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే

## అమెరికా కొత్త నిబంధన


అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్‌ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్‌ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

# బట్టకాల్చి మీదేసే కట్టుకథలు!




ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభం అంటారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు విఫలమైన చోట మీడియా పాత్ర మొదలవుతుంది. ప్రజాస్వామ్య భారతదేశంలో మీడియాది అత్యంత కీలక పాత్ర. 'మీడియాకు లభించే స్వేచ్ఛను బట్టి ఒక దేశం ప్రజాస్వామ్య దేశమా? కాదా?' అని చెప్పేయవచ్చు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా మీడియా మాత్రం ప్రజల పక్షాన నిలబడి గొంతెత్తాలి. నేడు మీడియా తన పాత్రను సమర్థవంతంగా పోషించడం లేదు. 'పెట్టుబడికి కట్టు కథలకు పుట్టిన విషపుత్రికలు' అని శ్రీశ్రీ చెప్పినట్టు కొన్ని మీడియా సంస్థలు వ్యవహరిస్తున్నాయి. పత్రికా విలువలకు కొన్ని పత్రికలు ఎప్పుడో తిలోదకాలిచ్చేశాయి. గిట్టని వారిపై తప్పుడు, విష ప్రచారం చేయడమే నేటి డైనమిక్ జర్నలిజం. అధికార పార్టీయా? ప్రతిపక్షమా? అన్న తేడా లేకుండా నిర్భయంగా ప్రశ్నించాలి. కానీ, ఆ బాధ్యత నుంచి ఆ మీడియా ఎప్పుడో తప్పుకున్నది. ఉన్నవి, లేనివి కల్పించి విష ప్రచారం చేయడమే దమ్మున్న మీడియా అన్నట్టు తయారైంది. నేటి డైనమిక్ జర్నలిజం రూపంలో నడుస్తున్న ట్రెండ్ ఇదే. తెలంగాణలో ఇది మరింత ఎక్కువగా ఉన్నది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ కంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నది. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంటే, బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతూ పోతున్నది. బీఆర్ఎస్‌ను బలహీన పరిచేందుకు కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేస్తున్నా గులాబీ జెండా పట్టు కోల్పోవడం లేదు. ప్రజల్లోకి చొచ్చుకెళ్లి మరింత పట్టు సాధించింది. బీఆర్ఎస్‌ను ఎలాగైనా బద్నాం చేయాలని లీక్‌డ్ వార్తలతో సీఎం రేవంత్ కుట్రలకు తెరతీశారు. అయితే, అవన్నీ బూమరాంగ్ అయ్యాయి. ఏడాదిన్నర పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారు. మరోవైపు, బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. కాంగ్రెస్‌తో కలిసి నడిచిన కమ్యూనిస్టులు, కోదండరాంరెడ్డి ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. కాంగ్రెస్‌తో కలిసి ఉండటం వల్ల తాము ప్రజలకు దూరమవుతున్నామని ఎర్రజెండా నేతలు చర్చించుకుంటున్నారు. అయితే, ప్రజల్లో ఇవేవీ చర్చకు రాకుండా రేవంత్ అండ్ కంపెనీల మీడియాలు డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టాయి. బలహీనంగా మారిన కాంగ్రెస్‌ను బలంగా ఉన్నట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. కూడబలుక్కొని వార్తలు రాస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం పనైపోయిందని వార్త లు వండి వారుస్తున్నాయి. ఒకరేమో బీఆర్ఎస్‌ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనమవుతుందని వార్తలు రాస్తే, మరొకరేమో కాషాయ పార్టీలో గులాబీ పార్టీ విలీనం కాబోతున్నదని, ముహూర్తం కూడా ఖరారైనట్టు రాస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఏ పార్టీలోనైనా బీఆర్ఎస్ ఎందుకు విలీనం అవుతుంది? అధికార పార్టీ ఎంపీలే బీఆర్ఎస్ బలంగా ఉందని చెప్తున్నప్పుడు వారు కాంగ్రెస్‌లోకి ఎలా వస్తారు? ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిన వారు తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు సొంత పార్టీలోనే ముసలం మొదలైంది. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య పొసగడం లేదు. ఎమ్మెల్యేలు సొంత కుంపట్లు పెట్టుకుంటున్నారు. అన్ని కాంట్రాక్టులు ఒక్క మంత్రికే కట్టబెడుతున్నారని తిరగబడుతున్నారు. అధికార పార్టీలో ఇంత గందరగోళంగా ఉంటే కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ఇష్టపడతారు. కానీ, మీడియా మాత్రం బీఆర్ఎస్‌పై లేనిపోని కల్పిత వార్తలు రాస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. విచారణలు, కేసులు అంటూ బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా ఆ పార్టీ తలొగ్గడం లేదు. బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌ను, నేతలను గందరగోళానికి గురిచేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అండ్ భజన మీడియా గులాబీ శ్రేణులపై మానసిక యుద్ధానికి తెరతీసింది. సీఎంవో నుంచి వచ్చే వార్తలకు మసాలా దట్టించి బీఆర్ఎస్ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారు. గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇలాంటి ప్రచారమే చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడటం, గ్రామీణ తెలంగాణలో బీఆర్ఎస్ బలపడటంతో మరోసారి ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెర తీశారు. ఇలాంటి రాతల ట్రాప్‌లో ప్రజలు పడతారనుకోవడం భ్రమే.

# నీటి నిర్వాకం



స్వరాష్ట్రం సిద్ధించడానికి ముందున్న పరిస్థితులు మళ్లీ దాపురించాయి. నిరుడు వానలు బాగా కురిసినా జలాశయాల్లో మాత్రం నీళ్లు లేవు. గొంతెండిన పొలాలు కోతకు బదులు మేకల మేతకు ఆవాసాలుగా మారుతున్నాయి. యాసంగికి ఇబ్బంది లేదు, సాగుకు సరిపడా నీళ్లున్నాయన్నది సర్కారు మాట. మరి పొలాలు ఎందుకు ఎండుతున్నాయంటే సమాధానం లేదు. పంటలు చేతికి అందకపోవడంతో రైతు ఆత్మహత్యలు మళ్లీ పెరిగాయి. నిరుడు కురిసిన వానలతో అక్టోబర్ చివరిదాకా వరద ప్రవాహాలు వస్తూనే ఉన్నాయి. కానీ, వేసవికి ముందే అన్ని జలాశయాలు అడుగంటాయి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళకళలాడేలా చేసిన కాళేశ్వరం ఎత్తిపోతల వ్యవస్థను నేటి కాంగ్రెస్ సర్కారు కక్షతో, కావాలనే పడావు పెట్టింది. అందుకే తెలంగాణ సాగునీటికి నేడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సర్కారు చేతకానితనం కేవలం గోదావరి జలాలకే పరిమితం కాలేదు. అటు కృష్ణా జలాలను పొరుగు రాష్ట్రం అడ్డూ అదుపు లేకుండా ఎగరేసుకుపోతుంటే గుడ్లప్పగించి చూస్తున్న అసమర్థ ప్రభుత్వం మనది. రాష్ట్రంలోని 358 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. 316 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ముందటే దాది 72 టీఎంసీలు సముద్రంలో కలవగా, ఈ సారి 844 టీఎంసీల జలాలు సముద్రంలో కలిశాయంటే వరదలు ఎంత వచ్చాయో అర్థం చేసుకోవచ్చు. 2024, అక్టోబర్ 25 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ మట్టానికి చేరుకోగా, 215 టీఎంసీల నీటితో కళకళలాడింది. కానీ, ప్రస్తుతం 74.81 టీఎంసీలకు చేరుకొని అడుగంటింది. యాసంగి మొదట్లోనే శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో నీటి నిల్వలు ఖాళీ అయ్యాయి. నీటి నిర్వహణలో సర్కారు దారుణ వైఫల్యానికి ఎండిన పొలాలే మూగసాక్షులు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ సోయి ఉన్నట్టు కనిపించడం లేదు. కాళేశ్వరం జలాలు రాకపోవడంతో భూగర్భ నీటిమట్టాలు అట్టడుగుకు చేరుకుంటున్నాయి. వాస్తవ పరిస్థితి కండ్ల ముందు కనబడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుండటం దురదృష్టకరం. కాళేశ్వరం జలాలతో చెక్‌డ్యాములు, చెరువులను క్రమం తప్పకుండా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపడం వల్ల భూగర్భ జలాలు ఉబికి వచ్చేవి. దాంతోపాటు 24 గంటల ఉచిత విద్యుత్తుతో బోర్ల ద్వారా రైతులు సేద్యం చేసుకునేవారు. చివరి పొలం వరకు నీరందించాలన్న తపన కేసీఆర్‌లో కనిపించేది. పెద్ద, చిన్న ప్రాజెక్టుల్లో కలిపి తాగునీటి అవసరాలకు పోను డిసెంబర్ నాటికి 354 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్రస్థాయి సమగ్ర నీటి ప్రణాళిక నిర్వహణ కమిటీ లెక్కతేల్చింది. అయితే, ఈ అంచనాలు క్షేత్రస్థాయి పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని ఇంజినీర్లు మొదటినుంచి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వస్తున్నారు. వీటి గురించిన సరైన అవగాహన లేని ప్రభుత్వం తూతూ మంత్రంగా ప్రణాళికలు రూపొందించి చేతులు దులుపుకొన్నది. పర్యవసానంగా రాష్ట్రంలో ఎటుచూసినా ఎండిన పంటలు, బీడువారిన పొలాలే కనిపిస్తున్నాయి.

# ఇంధనం లేకుండానే అంతరిక్ష ప్రయాణం!

## నూతన 'శక్తి' ఆవిష్కరణ?

## నాసా శాస్త్రవేత్త వెల్లడి

## అదే నిజమైతే న్యూటన్ సూత్రానికి మార్పులు




నాసా శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనల్లో గేమ్‌ఛేంజర్ లాంటి ఆవిష్కరణ చేశారు. ఇంధనం లేకుండానే అంతరిక్షంలో ప్రయాణించేందుకు వీలుగా నూతన 'శక్తి'ని కనుగొన్నట్టు, విద్యుత్తు క్షేత్రాలను వినియోగించడం ద్వారా ఇంధనం లేకపోయినా రాకెట్లకు కావాల్సిన థ్రస్ట్‌ను ఇది అందిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు నాసాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ చార్లెస్ బుహ్లెర్ తెలిపారు. నాసా నూతన ఆవిష్కరణ భౌతికశాస్త్ర నియమాలకు సవాలు విసురుతున్నది. 'ప్రతిఒక్క చర్యకు అందుకు సమానమైన ప్రతిచర్య ఉంటుంది' అనే న్యూటన్ మూడో సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తున్నది. నాసా చెప్పేది నిజమైతే భౌతికశాస్త్రం పుస్తకాల్లో సూత్రాలను తిరగరాయాల్సి ఉంటుంది. అంతరిక్ష ప్రయోగాల్లో విప్లవాత్మక మార్పులు జరుగుతాయి. ఇంధనం లేకుండానే అంతరిక్ష మిషన్లను చేపట్టవచ్చు. అయితే, ఇది ఎంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉన్నది. ప్రయోగ దశలో ఉన్న ఇది వాస్తవరూపం దాలుస్తుందా? లేదా గతంలో చరిత్ర గతిలో కలిసిపోయిన స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్ టెక్నాలజీ 'ఎమ్ డ్రైవ్'లాగా ప్రయోగశాలలో కలగానే మిగిలిపోతుందా? అన్నది చూడాలి. అయితే, తాము ఆవిష్కరించిన 'శక్తి'ని అర్థం చేసుకునేందుకు 'ఒక తెలివైన భౌతికశాస్త్ర నిపుణుడు' అవసరమని చార్లెస్ ధీమాగా చెబుతున్నారు.


# మహా శివరాత్రి స్పెషల్

# తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రాలు ఇవే










హిందువులకు ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. ప్రతినెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి వస్తుండగా.. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శివరాత్రి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, వేయి స్తంభాల గుడి, కొమురవెల్లి మల్లన్న ఆలయం ఇలా ప్రముఖ ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. శివరాత్రి పర్వదినం రోజున రాత్రి జాగరణలతో పాటు విశేష పూజలు, అభిషేకాలు చేస్తారు. శివరాత్రి సందర్భంగా తెలంగాణలో ఉన్న ప్రముఖ శైవ ఆలయాల గురించి ఓ సారి తెలుసుకుందాం..!

### వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం..


ఈ ప్రముఖ శైవక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో ఉన్నది. పరమేశ్వరుడు ఇక్కడ రాజరాజేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. హైదరాబాద్కు దాదాపుగా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇంద్రుడి బ్రహ్మహత్య పాపాన్ని నివారించిన క్షేత్రంగా పురాణాల్లో ఉన్నది. ఆలయంలో శివరాత్రి వేడుకలు మూడురోజుల పాటు జరుగుతాయి. వేడుకలకు తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. మహాశివరాత్రి రోజున భక్తులు ఇక్కడే శివనామస్మరణలు చేస్తూ జాగరణ చేస్తారు.

### కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం..

మల్లికార్జున స్వామి దేవాలయం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఉన్నది. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. దాదాపు 500 సంవత్సరాల కిందట ఇక్కడ మహేశ్వరుడు మల్లన్నగా కొలువుదీరి పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ సంక్రాంతికి జరిగే పట్నాల వేడుకలను చూసేందుకు రెండు కండ్లు సరిపోవు. సంక్రాంతికి ముందు మల్లికార్జున స్వామి కల్యాణం ఎంతో వైభవంగా జరుగుతుంది. సంక్రాంతి నుంచి ఉగాది వరకు ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చి బోనాలు సమర్పిస్తుంటారు.

### రామప్ప.. రామలింగేశ్వరస్వామి

రామలింగేశ్వరస్వామి ఆలయంలో ములుగు జిల్లా పాలంపేటలో ఉన్నది. వరంగల్కు 77 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ఆలయాన్ని కాకతీయులు నిర్మించారు. ఇక్కడ శివుడు రామలింగేశ్వరుడిగా భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారిని రుద్రేశ్వరుడిగాను పూజలందుకుంటాడు. అద్భుతమైన శిల్పకళా సంపదకు రామప్ప ఆలయం నిలయం. ఈ ఆలయ నిర్మాణం వరంగల్లోని ప్రసిద్ధ ఘనపూర్ దేవాలయాలన్ని పోలి ఉంటుంది. ఒక్కసారైనా ఆలయాన్ని ప్రతీ ఒక్కరూ దర్శించాల్సిందే. రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందింది.



### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

ఈ క్షేత్రం జయశంకర్భూపాలపల్లిలో ఉన్నది. తెలంగాణవ్యాప్తంగా ఆలయం అందరికీ తెలిసిందే. ఈ క్షేత్రంలోనే యముడికి పరమశివుడు దర్శనమిచ్చాడు. అందుకే ఇక్కడ శివుడు కాళేశ్వరుడిగా, ముక్తేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఇక్కడ రెండు శివలింగాలు కనిపిస్తాయి. మొదట కాళేశ్వరుడిని దర్శించుకున్నాకే.. ముక్తేశ్వరుడిని దర్శిచుకుంటారు. లింగాలకు రెండు రంధ్రాలు కనిపిస్తాయి. వాటిలో నీళ్లు పోస్తే ఒక ధార వెళ్లి గోదావరి నదిలో.. మరొకధార ప్రాణహిత సంగమంలో కలుస్తాయని భక్తుల విశ్వాసం.

### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

### కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం..

### వేయిస్తంభాల గుడి.. హన్మకొండ

వేయిస్తంభాల ఆలయం హన్మకొండలో ఉన్నది. యావద్దేశంలోనే ప్రసిద్ధి. 12వ శతాబ్దంలో కాకతీయ రాజు రుద్రమదేవుడు నిర్మించాడు. ఈ ఆలయం త్రికూటాత్మకంగా ఉంటుంది. ఇందులో శివుడు, విష్ణుమూర్తి, సూర్యభగవానుడు కొలువై ఉన్నారు. కాకతీయుల శిల్పకళా శైలితో అలరారే ఈ త్రికూటాలయంలో నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు లింగ రూపంలో పూజలందుకుంటున్నాడు. ప్రధానాలయం తూర్పుకు అభిముఖంగా అధ్భుతమైన వాస్తుకళతో అలరారుతూ చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది. ఆలయ ముఖమండపానికి ఉత్తరాభిముఖంగా నందీశ్వరుడి విగ్రహం నల్లరాతితో మలచబడి.. కల్యాణ మండపం, ప్రధాన ఆలయాలకు మధ్య ఠీవీగా దర్శనమిస్తుంది.

### కీసరలో రామలింగేశ్వరుడిగా..

రామలింగేశ్వర స్వామి హైదరాబాద్కు కూతవేటు దూరంలో కీసరలో ఉంటుంది. ఇక్కడ రాముడు పూజ చేసేందుకు ఓ లింగాన్ని వారణాసి నుంచి తీసుకురావాలని హనుమంతుడికి చెబుతాడు. అక్కడికి వెళ్లిన ఆంజనేయుడు అక్కడ 101 లింగాలను చూస్తాడు. ఏది తీసుకురావాలో తెలియక అన్నింటిని తీసుకువస్తాడు. అప్పటికే ఆలస్యం కావడంతో శివుడే ప్రత్యక్షమై రాముడికి లింగాన్ని ప్రసాదించినట్లుగా స్థలపురాణం. తాను తెచ్చిన లింగాలకు పూజించలేదనే అలకతో వాయుపుత్రుడు లింగాలనే విసిరేస్తాడని.. అందుకే కీసరలో ఎక్కడ చూసినా శివలింగాలే కనిపిస్తాయని చెబుతుంటారు.

### ఛాయా సోమేశ్వర ఆలయం..

ఈ ఆలయం నల్లగొండ జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలోని పానగల్లో ఉంది. ఇక్కడ శివుడు సోమేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఈ ఆలయానికి ఎంతో విశిష్టత, ప్రత్యేకత ఉన్నది. శాస్త్రవేత్తలకు సైతం ఈ ఆలయం సవాల్విసురుతున్నది. ఈ ఆలయంలోని శివలింగంపై నిత్యం నీడ ఉండడం ప్రత్యేకత. గర్భాలయంలో ఉన్న శివలింగం వెనుక ఉన్న గోడపై పగలు మొత్తం కనిపించే.. సూర్యరశ్మితో సంబంధం లేని స్తంభాకార నీడ పడడం ఇక్కడ విశేషం. ఆ సమీపంలోనే పచ్చల సోమేశ్వరాలయం ఉంటుంది. నవరత్నాల్లో ఒకటైన పచ్చరాయితో ఈ లింగాన్ని మలిచారు. కాకతీయ సామంతరాజుల కాలంలో ఈ ఆలయాలను తీర్చిదిద్దారు.

### ఐనవోలు మల్లన్న క్షేత్రం..

ఐనవోలు మల్లికార్జున క్షేత్రం వరంగల్జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రాన్ని ఆరో విక్రమాదిత్యుడి మంత్రి అయ్యనదేవుడు క్రీస్తుశకం 1076లో నిర్మించినట్లుగా చరిత్ర చెబుతున్నది. ఈ ఆలయంలో పరమేశ్వరుడు.. లింగరూపంలో కాకుండా భీకరంగా విగ్రహరూపంలో దర్శనమిస్తాడు. ఇక్కడ వార్షిక ఉత్సవాలు ప్రతియేటా శివరాత్రి సందర్భంగా జరుగుతాయి. పాంచాహ్నిక దీక్షతో.. ఐదురోజుల పాటు అయిదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. రోజుకో వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహర్తిన్నారు. ప్రతీ మాసశివరాత్రిరోజున మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శాంతికల్యాణం, రుద్రహోమం నిర్వహిస్తారు.

### జడల రామలింగేశ్వరస్వామి..


ఈ ఆలయం నార్కట్పల్లి మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో చెర్వుగట్టులో ఉన్నది. ఆ గ్రామానికి తూర్పు వైపున ఒక చెరువు, ఆ చెరువు గట్టున పార్వతీ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం ఉంది. ఆలయానికి పశ్చిమాన కొండపై జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. శివలింగంపై జడల మాదిరిగా రేఖలు కనిపిస్తాయి. దాంతో ఈ శివలింగాన్ని పరశురాముడు ప్రతిష్ఠించడం వలన, కొండ దిగువున పార్వతీదేవి కొలువైవున్న కారణంగా ఈ స్వామిని పార్వతీ జడల రామలింగేశ్వరుడిగా పిలుస్తుంటారు. పరశురాముడు ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ప్రతీతి. క్షత్రియ సంహారానంతరం, తన పాప ప్రక్షాళన కోసం పరశురాముడు 108 శివలింగాలను ప్రతిష్ఠించాడనీ, ఆయన ప్రతిష్ఠించిన 108 శివలింగాలలో చివరి లింగం జడల రామలింగేశ్వర స్వామిదని స్థలపురాణం. ఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

# అర్ధసత్యం అబద్ధం కంటే భయంకరం




సాంకేతికతతో పోటీపడుతూ ప్రపంచం ముందుకు దూసుకెళు‌తున్నది. సమాచారం పంచుకునే పద్ధతులు, వార్తలు తెలుసుకునే మార్గాలు విప్లవాత్మకంగా మారాయి. గతంలో వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్ వంటి మాధ్యమాల ద్వారా వార్తలు పొందేవాళ్లం. వాటికి ఒక నిర్దిష్ట విధానం, బాధ్యత కలిగిన సంపాదకులు ఉండేవారు. అయితే, సోషల్ మీడియా రాకతో ప్రతి ఒక్కరూ వార్తా ప్రసారకులుగా మారారు. ఎవరికి తోచింది వారు రాస్తున్నారు, ఎవరికి నచ్చింది వాళ్లు నమ్ముతున్నారు. నిజం చెప్పులు వేసుకునే లోపు అబద్ధం ప్రపంచమంతా తిరిగి వస్తుందని అంటారు. అదిప్పుడు నిజమైంది. ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తున్నది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలు సమాచారాన్ని ప్రజలకు అత్యంత వేగంగా చేరవేస్తున్నాయి. కానీ, వాటిలో ఎంతమేరకు నిజం ఉందో చెప్పడం చాలా కష్టం. సామాన్య ప్రజలు తమకు తెలియకుండానే ఈ సమాచార ప్రవాహంలో చిక్కుకొని, ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. ఒకరికి నచ్చిన కథను మరొకరు పంచుకుంటారు, అది వందలమందికి చేరుతున్నది. అందులో ఉన్న వాస్తవాన్ని ఎవరూ ప్రశ్నించడం లేదు. ముఖ్యంగా ఆరోగ్య సమాచారం, రాజకీయ విశ్లేషణలు, ఆర్థిక అంశాలు, కులం, మతం లాంటి భావోద్వేగ అంశాల్లో అసత్య ప్రచారం బాగా పెరిగింది. ఇది కొత్త సమస్య కాదు. మన పురాణాలు, ఇతిహాసాల్లోని ఒకే సంఘటనను విభిన్న కోణాల్లో వివరిస్తారు. ఇటీవలే విడుదలైన సినిమా గురించి సోషల్ మీడియాలో తమకు తోచిన విధంగా కథనాలు సృష్టిస్తున్నారు. 'ఛత్రపతి శివాజీ గొప్ప వీరుడు, శూరుడు' అని ఒక వర్గం వాదిస్తే, 'ఔరంగజేబు గొప్ప, శివాజీ పిరికివాడు' అని మరొక వర్గం వాదన. మరి అసలు గొప్పవాడు ఎవరు? చరిత్రను ఎవరు రాయాలో, ఏ కోణంలో చూడాలో నిర్ణయించే వాళ్లదే ఆధిపత్యం. వాస్తవానికి చరిత్ర అనేది కాలక్రమంలో వక్రీకరించబడుతూ ఉంటుంది. సోషల్ మీడియాలో మెసేజ్‌లు, వీడియోలు, పోస్టులు నిరభ్యంతరంగా షేర్ అవుతున్నాయి. వీటిలో మంచిని పంచే సమాచారం కొంత ఉంటే, అపార్థాలు కలిగించే, ద్వేషాన్ని రగిలించే, అపనిందలను వ్యాప్తి చేసే సమాచారమే ఎక్కువగా ఉంటున్నది. సోషల్ మీడియాలో దృశ్యాలు, ఆడియోలు సులభంగా మార్పు చేయవచ్చు. అలా చేసిన వాటిని నిజమని నమ్మి అమాయకులు మోసపోతున్నారు. ఆరోగ్య రంగంలో ఫేక్ న్యూస్ దారుణ ప్రభావం చూపిస్తున్నది. అవగాహన లేకుండా కొన్ని వదంతులను నమ్మి, తప్పుడు చికిత్సలు అనుసరించి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ ధోరణి విపరీతంగా కనిపించింది. అదే విధంగా, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కూడా తప్పుడు ప్రచారం జరుగుతున్నది. కులం, మతం అనే భావోద్వేగ అంశాల్లో అసత్య ప్రచారం ఘోరంగా విస్తరించింది. చిన్న సందేహాలను భారీ వివాదాలుగా మార్చడం, చీలికలు సృష్టించడం సోషల్ మీడియా వల్ల సులభమైంది. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పలు పోస్ట్‌లు, వీడియోలు వ్యాపిస్తున్నాయి. నిజానిజాలు తెలుసుకోకుండా ప్రజలు వీటిని నమ్మి సంఘంలో అశాంతి సృష్టిస్తున్నారు. విమర్శనాత్మక ఆలోచన ఎంతో అవసరం. ఏ వార్తనైనా బాగా పరిశీలించిన తర్వాత మాత్రమే నమ్మాలి. మనకు నమ్మకమైన వనరులు ఉపయోగించి ఆన్‌లైన్ పోస్టులు మాత్రమే కాకుండా, నమ్మకమైన వార్తా సంస్థలు, పరిశోధనాత్మక కథనాలను ప్రామాణికంగా భావించాలి. ప్రస్తుతం అనేక ఫ్యాక్ట్-చెకింగ్ వేదికలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించి సమాచారం నిజానిజాలను నిర్ధారించుకోవచ్చు. సోషల్ మీడియాలో ఏమి పంచాలో, ఏమి పంచకూడదో నిర్ణయించే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉన్నది. పెద్దలు చెప్పిన మాట గుర్తు చేసుకోవాలి. అర్ధసత్యం అబద్ధం కంటే భయంకరం. టెక్నాలజీ మన జీవన శైలిని సులభతరం చేస్తుంది కానీ, అదే టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించకపోతే అది మనల్ని అధః పాతాళానికి నెడుతుంది. సమాచార విప్లవంలో నిజాన్ని గుర్తించే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. నిజం తెలుసుకునే తపన, అసత్యాన్ని ప్రశ్నించే ధైర్యం ఉండాలి. అప్పుడే మన సమాజం అబద్ధాన్ని అణచివేసే శక్తిని సంతరించుకుంటుంది. నిజమే శాశ్వతం.. అబద్ధం తాత్కాలికం. నిజానిజాలను విచారించే సామర్థ్యాన్ని పెంచుకొని, సమాజాన్ని ఆరోగ్యకరమైన సమాచారం వైపు నడిపించగలిగితేనే సత్యం విజయం సాధిస్తుంది.

# ఇమేజ్ ఓ మాయా దర్పణం



సాహిత్యాభిలాషను విమర్శ బ్రతికించాలి (చెలిమె 10. 02. 25) శ్రీ రామ్ పుప్పాల వ్యాసం చదివాక అందులో నన్ను ప్రస్తావించడమే కాక నన్ను సమర్థించడానికే వంశీకృష్ణ గత వ్యాసం రాసాడని ఆరోపించడం సమంజసం కాదనిపించింది. అందుకే నావైన రెండు మాటలు చెప్పితీరాలనిపించింది. శ్రీరాం వ్యాసంలో చాలా చోట్ల తప్పులో కాలు వేశాడనిపించింది. నన్ను సమర్థించడానికే వంశీ కృష్ణ వ్యాసం రాశాడని అనుకుంటే శ్రీరామ్ తన వ్యాసాన్ని అనిల్ డ్యానీని సమర్థించడానికి రాశాడని నేనూ అనొచ్చు. కానీ అనను. చెత్తను చెత్త అని అంటే తప్పేమిటి అని డ్యాని గురించి ఎవరో అడిగిన ప్రశ్న శ్రీరామ్‌కు తప్పుగా అనిపించడం వెనుక కూడా డ్యానీని సమర్థించడమే ఉందని నేననొచ్చు. కానీ అనను. నీలిమ సరైన విమర్శే చేసిందని సాహిత్య ప్రపంచం అనుకోవాలని వంశీకృష్ణ తాపత్రయపడుతున్నాడు. అనడం కూడా పరోక్షంగా శ్రీరామ్ నన్ను అవమానించడమే. నీలిమ విమర్శ ఎక్కడ సరిగ్గా లేదో శ్రీరామే చాకిరేవు పెట్టొచ్చుకదా. ప్రసేన్ గురించో, నీలిమ గురించో ప్రస్తావించిన వ్యక్తి మాత్రం శ్రీరామ్‌కు అమూర్తంగా కనపడతాడు. సీరియస్ పాఠకుడెప్పుడూ అమూర్తంగానే వ్యాఖ్యానిస్తాడనే విషయం శ్రీరామ్‌కు తెలియకపోవడం ఆశ్చర్యమే. వంశీ వ్యాసంలో నాకు సంబంధించని అనేక అంశాల ప్రస్తావన కూడా ఉంది. అవేమీ శ్రీరామ్‌కు కనపడలేదు. శ్రీరామ్‌కు కనపడని కొన్ని అంశాల గురించి నేనిక్కడ ప్రస్తావిస్తాను. కవులకు ఇమేజ్ సమస్యలు ఉన్నాయేమో అని ఆయన వాపోవడం ఆశ్చర్యం వేసింది. ఆ పోలికే అసమంజసంగా వుంది. ఇమేజ్‌లు అభూత కల్పన కాదా అన్నది శ్రీరామ్ సందేహం. నిజమే ఇమేజ్‌లు అభూత కల్పనలే. కానీ కవులకు అదే కావాలి కదా. ఆ ఇమేజ్ లేకపోతే శ్రీశ్రీ మహాకవి, శేషేంద్ర యుగకవి, తిలక్ అనుభూతి కవీ అయ్యే వాళ్లు కాదు కదా. యువకవుల పురోగమనాన్ని వాళ్లకున్న ఇమేజ్ దెబ్బతీస్తున్నదేమో అని వంశీకృష్ణ సందేహపడ్డాడు. అంతే తప్ప అందులో అసమంజసమేమీ లేదు. 'ముందుమాటలు, బ్లర్బ్‌లు ఇలానే ఉండాలనే ఏ సూత్రీకరణ లేదు అంటూనే, వంశీ ఒకచోట పరిమితులు వున్నాయ్ అంటారు. మరొక చోట ఎక్కడా విమర్శ చేయకూడదని లేదు' అంటారు అన్నాడు శ్రీరామ్. నాకైతే ఇందులో గందరగోళం ఏమీ కనపడలేదు. ముందుమాటలు, బ్లర్బ్‌లు ఇలానే ఉండాలనే ఏ సూత్రీకరణ లేదు. ముందుతరం వాళ్లు ముందుమాటల్లోనే ఎక్కువ విమర్శ చేశారు. కానీ కొత్తతరం ముందు మాటల్లోకానీ, బ్లర్బ్‌లలో కానీ పొగడ్తలు తప్పిస్తే విమర్శ చేయడం లేదు. అదొక అప్రకటిత సంప్రదాయంగా మారింది. గత పాతికేళ్లలో దాన్నెవరూ బ్రేక్ చేయలేదు. ఆ అప్రకటిత సంప్రదాయాన్నే పరిమితి అని వంశీకృష్ణ అన్నాడు. ఏ సూత్రీకరణ లేదు అనటం ఆదర్శం. పరిమితులు వున్నాయ్ అనటం ఆ ఆదర్శ సాధనకై చేస్తున్న ఆచరణలో అనుసరిస్తున్న పరిమితి అనే విషయం శ్రీరామ్ అర్థం కాలేదా? కానట్టు నటిస్తున్నాడా? రిజర్వేషన్ల తోడ్పాటు ఇప్పటికే కాదు, ఎప్పటికీ అవసరమేనని శ్రీరామ్ తెలుసుకోవాలి. దళిత, స్త్రీవాద, బహుజన, ముస్లిం, ఆదివాసీ కవిత్వ ఉద్యమాలు తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించి బాల్యావస్థను దాటి సొంత గొంతును, వ్యక్తిత్వాన్ని సాధించుకున్నాయి కనుక శేషం లక్ష్మీపతిరావు చెప్పిన మినహాయింపు అవసరం లేదు అని వంశీకృష్ణ భావన. ఆ మినహాయింపుల వెలుగులో వాటిని మూల్యాంకనం చేయరాదన్నది అతని అభిప్రాయం. తండ్రి చేయి పట్టుకుని కొంతకాలం మాత్రమే పిల్లాడు నడవాలి. దళిత, స్త్రీవాద, బహుజన, ముస్లిం, ఆదివాసీ కవిత్వం మీద సరైన విమర్శ రాలేదు అన్నది వంశీ అభిప్రాయం కాదు. శ్రీరామ్‌కి భిన్నమైన అభిప్రాయం ఉంటే అది స్వాగతించదగిందే. 'కొత్త తరం రచయితలను ఉటంకిస్తూ వాళ్లందరూ ఏ నెగటివ్ విమర్శా చేయలేదంటారు. వంశీకృష్ణ మాత్రం ఏ నెగటివ్ విమర్శ చేసినట్టు భావించాలి?' అని అడిగాడు శ్రీరామ్. వంశీ చాల తక్కువ విమర్శ రాశాడు. ఆ రాసిన సందర్భాలలో కూడా చాలా మేరకు నెగటివ్ విమర్శ చేశాడు. తను చేసినవన్నీ ఎక్కువ పరిచయాలు, అవలోకనాలు. అవేవీ సీరియస్ సాహిత్య విమర్శ కాదు. ఇది అతని విమర్శ మీద నాకున్న అభిప్రాయం. ఇదే అభిప్రాయాన్ని పెద్దన్న చేసిన ఇంటర్వ్యూలో వంశీకృష్ణ స్వయంగా చెప్పుకున్నాడు కూడా. అఫ్సర్ డియర్ మేరీ కథను వంశీకృష్ణ విమర్శించాడు కదా. అమ్మ డైరీలో కొన్ని పేజీల లోపాన్ని వివరించాడు కదా. దేశరాజు కథలు, కే.జీ. వేణు కథలులో దృక్పథ లోపాలను చెప్పాడు కదా. ఇవి ఉదాహరణకి కొన్ని మాత్రమే. ఇంకా చాలా సందర్భాలలో వంశీకృష్ణ నెగటివ్‌గా రాశాడు. 'వంశీకృష్ణ నీలిమను సమర్ధించడానికే ఈ వ్యాసం రాస్తే ఇబ్బంది లేదు. అనిల్ డ్యాని, లండ సాంబమూర్తి, నాంపల్లి సుజాతలను తక్కువ చేశారు' అన్నది శ్రీరాం మరో ఆరోపణ. ఒకవేళ నిజంగానే నీలిమను సమర్థించడానికి వ్యాసం రాసి ఉంటే పైన చెప్పిన శ్రీరామ్ అభ్యంతరాలు అన్నీ మాఫీ అయిపోతాయా? అనిల్ డ్యాని ఎనిమిదో రంగు మీద తప్ప మిగతా పుస్తకాల మీద వంశీకృష్ణ ఏమీ రాయలేదు. లండ సాంబమూర్తి, నాంపల్లి సుజాతల గురించి కూడా రాయలేదు. నా వ్యాసాలకు వాళ్ల ప్రతిస్పందనలను తను ఉటంకించాడు. అంతే. వాటిని తనకు అర్థం అయిన రీతిలో ఇంటర్‌ప్రెట్ చేశాడు. శ్రీ రాం డ్యానీని సమర్థిస్తూ ఇంటర్‌ప్రెట్ చేసినట్టన్నమాట. ఇంటర్‌ప్రెటేషన్ తప్పయితే తప్పని చెప్పండి. అసలు ఇంటర్ప్రెటేషనే తక్కువ చేయడం అనే అభిప్రాయం మీకుంటే ఎవరూ ఏమీ చేయలేరు. 'విమర్శా రంగాన్ని శుభ్రపరిచే వ్యాఖ్యలు చేయక్కరలేదు. ఇమేజ్ చట్రంలో చిక్కుకున్నారని కవులను నిందించనక్కర లేదు' ఇది శ్రీరామ్ మరో వ్యాఖ్య. ఒక వేళ వంశీ వ్యాఖ్యలు విమర్శా రంగాన్ని శుభ్రపరిచేలా ఉంటే, అది శ్రీరామ్‌కు నచ్చకపోతే ఆ పనేదో ఆయననే చేయమనండి. శ్రీరామ్ విమర్శా రంగాన్ని శుభ్రపరిచే వ్యాఖ్యలు చేయనక్కర లేదు అని ఎవరూ అనరు. ఇమేజ్ అందరూ వద్దు అంటూనే కావాలనుకునే మాయా దర్పణం. అదేమీ నిందాపూర్వక పదం కాదు. ఒక స్త్రీ ఏదైనా రాస్తే ఆమెను రాయనియ్యకపోవడం కొత్తేమీ కాదు. అందుకు అనుసరించే మార్గాలే కొత్త కొత్తవి. ఇప్పుడు నన్ను ఎవరో సమర్థిస్తున్నారనీ నారాతలు సరైనవేనని నిరూపించడానికి ఎవరో తాపత్రయపడుతున్నారనీ అనడం కూడా ఆ కొత్త పద్ధతుల్లో ఒకటి. అయినా నేను నాలానే రాస్తాను. ఆగను.

# మూత్రంలో నురగా!



కొన్నిసార్లు మూత్రంలో నురగ సాధారణ విషయమే. అయితే, తరచుగా వస్తుంటే మాత్రం దాన్ని ఆరోగ్య సమస్య సంకేతంగా భావించాలి. మూత్రం రంగులో మార్పు, మంట, నురగ వంటివి ఎన్నో రోగాలకు సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

**కారణాలు**

ప్రొటీన్లు అధికంగా: కిడ్నీల్లో సమస్యల కారణంగా మూత్రంలో ప్రొటీన్లు కలిసిపోతాయి. దీంతో మూత్రం నురగగా వస్తుంది.

కిడ్నీ సమస్యలు: కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు కూడా మూత్రంలో నురగ వస్తుంది.

డయాబెటిస్: మధుమేహ రోగుల్లో రక్తంలో చక్కెర స్థాయులు అధికంగా ఉండటం కూడా మూత్రంలో నురగకు కారణం. రక్తంలో చక్కెర స్థాయులు పెరిగినప్పుడు మూత్రంలో నురగ ఏర్పడుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్ (యూటీఐ), ప్రొస్టేట్ సమస్యలు కూడా మూత్రంలో నురగకు దారితీస్తాయి.

**పరీక్షలుజి**

మూత్ర పరీక్ష: మూత్రంలో ప్రొటీన్లు, గ్లూకోజ్, ఇతర మూలకాలు ఉంటే ఈ పరీక్ష అవసరమవుతుంది.

రక్త పరీక్ష: కిడ్నీ పనితీరు గురించి తెలుసుకోవడానికి అవసరం.


మైక్రో ఆల్బుమిన్ పరీక్ష: మూత్రంలో ప్రొటీన్ల పరిమాణాన్ని తెలుసుకోవడానికి చేస్తారు.

అల్ట్రాసౌండ్ పరీక్ష: కిడ్నీలు, మూత్రనాళ స్థితిగతులను పరీక్షించడానికి దీన్ని చేస్తారు.

**డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?**

మూత్రంలో నురగ తరచుగా వస్తూ%ఆ% మూత్రం గాఢమైన పసుపురంగులో, ఎర్రగా, అసాధారణంగా అనిపిస్తే డాక్టర్‌ను కలవాలి. మూత్ర విసర్జన సమయంలో మంటగా, నొప్పిగా, లేదంటే కిడ్నీల్లో అసౌకర్యంగా అనిపించినా, శరీరంలో వాపు కనిపించినా డాక్టర్‌ను కలవాలి.

# ఆయన పిలుపే ఓ ప్రభంజనం




వలసాంధ్రుల పాలనా కాలంలో తెలంగాణ ప్రజలు అరిగోస పడ్డరు. ఆ అరువై ఏండ్ల కన్నీళ్లను, కష్టాలను చూడలేక తెలంగాణ ప్రాంతం ఓ బిడ్డను కన్నది. దాని పేరే టీఆర్ఎస్. తెలంగాణ తల్లి విముక్తి కోసం పద్నాలుగేండ్ల పాటు అహర్నిశలు కృషిచేసిన టీఆర్ఎస్ ఆఖరికి అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది. 'తెలంగాణ జీవనయానాన్ని, టీఆర్ఎస్ పుట్టుక, ప్రస్థానాన్ని వేర్వేరుగా చూడలేం. ఆ రెండూ ఒక్కటే%ఆ%' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన ఈ మాటలు అక్షర సత్యాలు. బీఆర్ఎస్ దిశను, తెలంగాణ దశను ఎన్నటికీ వేరు చేసి చూడలేం. తెలంగాణ అస్తిత్వం కోసం పుట్టిన పార్టీగా టీఆర్ఎస్ తన తల్లి తెలంగాణకు పునర్జన్మనిచ్చేందుకు తన ఉనికిని పణంగా పెట్టి, ఎన్నోసార్లు పురిటి నొప్పులను భరించింది. ఆ నొప్పుల వెనుక ఉన్న బాధేమిటో అనుభవించిన తల్లికే తెలుస్తుంది కానీ, మంత్రసానికి తెలువదు.

**తెలంగాణ బాధే టీఆర్ఎస్ గాథ.**

టీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ బాధల్లోంచి, తెలంగాణ ప్రజల కన్నీటి గాథల్లోంచి. తెలంగాణకు కష్టం వస్తే బీఆర్ఎస్ కండ్లు చెమ్మగిల్లుతయి. తెలంగాణ కాలికి ముల్లు గుచ్చుకుంటే బీఆర్ఎస్ విలవిల్లాడుతుంది. రెండున్నర దశాబ్దాల కిందట పురుడుపోసుకున్న బీఆర్ఎస్ అధికారంతో సంబంధం లేకుండా ఇప్పటికీ తెలంగాణ రక్షణ, తెలంగాణ ప్రాంత ప్రయోజనాల కోసమే పరితపిస్తున్నది. ఆరు దశాబ్దాల పాటు ఉమ్మడి భారాన్ని తన ఎదపై మోసి తెలంగాణ తల్లి గుండె బరువెక్కింది. మన సొమ్ముతో పరాయివాళ్లు పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే, సొంత బిడ్డలు పస్తులుండటాన్ని జూసి తెలంగాణ తల్లి కంట నీరింకిపోయింది. దాస్యశృంఖలాల సంకెళ్లను మోసి చేతులు కందిపోయినయి. పరాయి ప్రజల బతుకులకు కాపలా కాసి, ఉమ్మడి బరువును మోసి భుజాలు బరువెక్కిన సమయంలో చరిత్ర గర్భాన్ని చీల్చుకుంటూ కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పురుడు పోసుకున్నది. నాటినుంచి తెలంగాణ తల్లి మోస్తున్న బరువును దించేందుకు, దాస్య శృంఖలాల సంకెళ్లను తెంచేందుకు టీఆర్ఎస్ చేయని ప్రయత్నం లేదు, తొక్కని గడప లేదు, వేయని అడుగు లేదు, సలపని పోరాటం లేదు. ఈ పార్టీకి తప్ప, మిగతా ఏ రాజకీయ పార్టీకి కూడా తెలంగాణ సోయి లేదనడంలో అతిశయోక్తి లేదు. తెలంగాణ బతుకు మార్చేందుకు, ప్రజల జీవితాన్ని చక్కదిద్దేందుకు జరిగిన మహోజ్వల యజ్ఞంలో టీఆర్ఎస్ మొదట తానే సమిధ అయింది. తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే కన్నీరు తీసింది. తెలంగాణకు నష్టమని తెలిస్తే నిప్పుకనికై మంట పుట్టించింది. 2001, ఏప్రిల్ 27న చిన్న కుటీరంలో పురుడు పోసుకున్న టీఆర్ఎస్.. 2014 జూన్ 2న తెలంగాణకు పురుడుపోసింది. పద్నాలుగేండ్ల సుదీర్ఘ ఉద్యమంలో ఎన్నో కొత్త పోరాట రూపాలకు టీఆర్ఎస్ జీవం పోసింది. సాగరహారం, మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, వంటావార్పు, పల్లెనిద్రలు, సైకిల్ యాత్రలు లాంటి ఎన్నో శాంతియుత ఉద్యమాలకు ముగ్గుపోసింది. అంతేకాదు, బరిగీసి కొట్లాడింది. నిరుద్యోగుల నుంచి ఉద్యోగుల వరకు, బస్సు డ్రైవర్ల నుంచి ఎయిర్ బస్ పైలెట్‌ల వరకు, విద్యార్థుల నుంచి అధ్యాపకుల వరకు, పిల్లాజెల్ల నుంచి ముసలీ ముతక వరకు అందర్నీ ఏకం చేసింది టీఆర్ఎస్సే. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాన్ని తన విధానంగా మార్చుకొని పోరు బరిలో నిలిచింది, ప్రజలను నిలిపింది. పదవుల కోసం ఆరాటపడకుండా నిత్య పోరాటం చేసింది. అదరక, బెదరక కదనరంగంలో కాలుదువ్వి తెలంగాణను సాధించి విజయనాదం చేసింది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కేంద్రంతో పోట్లాడి మరీ అభివృద్ధి చేసింది. ప్రజలను ప్రగతిపథంలో నడిపించింది. తెలంగాణ ప్రగతి రథచక్రాలను పరుగులు పెట్టించింది. ఉద్యమకాలంలో తెలంగాణ ప్రజల కష్టాలను, కడగండ్లను కండ్లారా చూసిన కేసీఆర్.. స్వరాష్ట్రం సాధించాక ఆ కష్టాలను కనుచూపు మేరలో కనిపించకుండా అధఃపాతాళంలో పాతిపెట్టారు. కానీ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ కష్టాలను బుల్డోజర్లు పెట్టి మరీ తవ్వుతున్నది. ప్రజలను నష్టాల పాలు చేస్తున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ తల్లి మరోసారి తను కన్నబిడ్డ బీఆర్ఎస్‌ను తలచుకుంటున్నది. తనను బాధ పెడుతున్న సవతి బిడ్డ చెర నుంచి విడిపించాలని మొర పెట్టుకుంటున్నది. తన బిడ్డలకు ఏదైనా కష్టం వచ్చిందని తెలిస్తే కేసీఆర్ ఆలోచిస్తారేమో గానీ, తెలంగాణ తల్లికి కష్టం వచ్చిందని తెలిస్తే మాత్రం అరక్షణం కూడా ఆలోచించరు. క్షణాల్లో ఆ కష్టానికి ఎదురుగా నిలుచుంటారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ పడుతున్న కష్టాలను చూడలేక బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం రూపంలో కేసీఆర్ సమరశంఖం పూరించారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేశారు. ఎన్నో ఘన విజయాలు సాధించిన టీఆర్ఎస్ పార్టీ%ఆ% ఆవిర్భావ రజతోత్సవాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవాల్సిన సమయం ఇది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ అధినాయకుడు కేసీఆర్ పూరించిన సమరశంఖ నాదంతో బీఆర్ఎస్ శ్రేణులు మళ్లీ ఉద్యమోత్సాహమే ఊపిరిగా ఉరకలెత్తుతున్నాయి.

# నిలువెల్లా విషమే






ఎన్నటికొగడు సూర్యుడిపై కోపంతో దాన్ని మాయం చేయాలనుకున్నాడట. చంద్రుడిపై పగతో దాన్ని కనుమరుగు చేయాలని ప్రయత్నించాడట. సంద్రంపై ద్వేషంతో దానిముందు విర్రవీగాడంట. సూర్యున్ని మాయం చేయడం, చంద్రుని కనుమరుగు చేయడం, సంద్రాన్ని లేకుండా చేయాలనుకోవడం సాధ్యపడుతుందా? అలాగే చరిత్ర పుటలకు పట్టిన చెదను దులిపి తెలంగాణ చరిత్రను తిరగరాసిన కేసీఆర్ చరితను మాయం చేయడం సాధ్యపడుతుందా? ఆ దిశగా ప్రయత్నం చేయడమూ మూర?త్వమే అవుతుంది. సూర్యుడు మబ్బుల మాటున దాగినంత మాత్రాన మాయం చేశానని విర్రవీగడం, అమావాస్య నాడు చంద్రుడు కనిపించనంత మాత్రాన కనుమరుగు చేశానని గప్పాలు కొట్టడం, సంద్రపు అలలు వెనక్కి వెళ్లినంత మాత్రాన నన్ను చూసి భయపడిందని ప్రగల్భాలు పలకడం ఎంతటి అవివేకమో.. కేసీఆర్ ఒకడుగు వెనక్కు వేసినంత మాత్రాన చరిత్రను చెరిపేస్తామని విర్రవీగడం కూడా అంతే అవివేకం. ఆరు గ్యారెంటీల పేరిట అబద్ధాలు, మోసపూరిత హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ముఖ్యమంత్రి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మొదటి నుంచి కేసీఆర్‌పై అవాకులు, చెవాకులు పేలుతున్నారు. నడమంత్రపు సిరి ఎక్కువ కాలం నిలువదన్నట్టు.. అనుకోకుండా అందివచ్చిన సీఎం కుర్చీ ఆయనకు నెత్తి మీద కండ్లను మొలిపించి కుదురుగా కూర్చోనివ్వడం లేదు. అందుకే, కేసీఆర్ ఆనవాళ్లను కనుమరుగు చేస్తానని, ఆయన చరిత్రను చెరిపేస్తానని మాట తూలుతున్నారు. ఆచరణకు సాధ్యం కాని శపథాలు చేస్తున్నారు. దేశంలో చాలామంది చాలా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులయ్యారు. కానీ, కేసీఆర్ మాత్రం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్ర పుటల్లోకి ఎక్కించారు, ప్రపంచ పటంపై నిలిపారు. ఆ రాష్ట్రానికే ఇప్పుడు తాను సీఎం అయ్యాననే విషయం రేవంత్‌రెడ్డి మర్చిపోతున్నారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. కేసీఆర్ రాసిన చరిత్రను చెరపడం ఎలాగో సాధ్యం కాదని తెలిసీ.. ఆయన సాధించిన అభివృద్ధి నివేదికలను కనుమరుగు చేస్తున్నారు. ప్రగతి ఫొటోలను మాయం చేస్తున్నారు. ఇప్పటికే కేసీఆర్ సర్కార్ సాధించిన అనేక అవార్డులు, రివార్డులకు సంబంధించిన డేటాను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నుంచి తొలగించేశారు. కులగణన సర్వే తప్పులు బయటపడటంతో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ప్రత్యర్థులు సహా అందరూ మెచ్చుకున్నారు. దీంతో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను కానరాకుండా చేశారు. ఆఖరికి కాంగ్రెస్ సర్కార్ ఇటీవల విడుదల చేసిన సామాజిక, ఆర్థిక నివేదిక (అట్లాస్) కూడా కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ప్రగతికి పట్టం గట్టింది. ఆ నివేదిక బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి దర్పణం పట్టింది. అందులోని మొదటి పుట నుంచి చివరి పుట వరకు కేసీఆర్ అమలుచేసిన పథకాలను కండ్లకు కట్టింది. దీంతో సెల్ఫ్‌గోల్ అయిందని తెలుసుకున్న రేవంత్‌రెడ్డి.. వెంటనే దాన్ని కూడా ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి మాయం చేసేశారు. కేసీఆర్‌ను చూస్తేనే రేవంత్ రెడ్డికి బుర్ర పనిచేయడం లేదేమో. అందుకే ఆయనకు సంబంధించిన వివరాలు ఎక్కడ కనిపించినా వెంటనే డిలిట్ చేయిస్తున్నారు. ఆఖరికి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలనూ వదల్లేదు. కేటీఆర్ ఫొటో పెట్టుకున్నాడని టీ స్టాల్‌ను తొలగించడం రేవంత్ రెడ్డి విద్వేషానికి,

**నియంతృత్వానికి పరాకాష్ఠ.**

దేశాన్ని ఐదు దశాబ్దాలకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ తనకు నచ్చినట్టుగా చరిత్రను నిర్మించుకున్నది. ఇప్పుడు బీజేపీ పాలకులు దాన్ని చెరిపే క్రమంలో తాము చెప్పిందే చరిత్ర అంటున్నారు. ఆ క్రమంలోనే చరిత్రను వక్రీకరిస్తూ పలు సినిమాలు కూడా తీస్తున్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలున్న రేవంత్ రెడ్డి వారి బాటలోనే నడుస్తున్నారు. అయితే కేసీఆర్ చరిత్రను చెరిపేయడానికి అది శతాబ్దాల కిందట జరిగింది కాదు. మనందరి కండ్లముందే దశాబ్దాల కిందట జరిగింది. రేవంత్‌రెడ్డి ఒక విషయం గుర్తుంచుకోవాలి. వెబ్‌సైట్‌లో వివరాలు తొలగించినంత మాత్రాన కేసీఆర్ చరిత్ర చెరిగిపోదు. ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

# చెప్పింది చేయడు.. చెప్పినా వినడు.. ఏం చేయమంటారు?


మా పిల్లవాడి వయసు ఏడు సంవత్సరాలు. బాగా అల్లరి చేస్తాడు. బడి నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదులు వస్తున్నాయి. పలుమార్లు దెబ్బలు తగిలించుకుంటాడు. ఎంత చెప్పినా అర్థం చేసుకోడు. కొన్ని సందర్భాల్లో చేయిచేసుకుంటే కానీ ఆగడు. ఏం చేయాలో సలహా ఇవ్వండి. పిల్లలు అంటేనే అల్లరి. మీరు చెప్పేదాన్ని బట్టి మీ పిల్లవాడు చేసే అల్లరి అదుపు తప్పిందనిపిస్తున్నది. మీ మాటల ఆధారంగా అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివ్ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) లక్షణాలు కొంచెం కనిపిస్తున్నాయి. ఈ రుగ్మత ఉన్న పిల్లలు నిలకడగా పనిచేయరు. ఒక పని కొంచెం చేయగానే మరో పని చేయాలనుకుంటారు. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. ఇంపల్సివిటీ (హఠాత్తుగా చేయడం), హైపర్ యాక్టివిటీ (అధిక చురుకుదనం), ఇన్‌అటెంటివ్‌నెస్ (అజాగ్రత్తగా ఉండడం) ఏడీహెచ్‌డీ ప్రధాన లక్షణాలు. ఏడీహెచ్‌డీ ఉంటే తరగతి గదిలో ఇతరులకు అసౌకర్యం కలిగిస్తారు. దాంతో టీచర్లకు కూడా ఇబ్బందిగానే ఉంటుంది. ఈ లక్షణాలు తీవ్రస్థాయిలో ఉన్నాయా? అవి ఏడీహెచ్‌డీ లక్షణాలకు అనుగుణంగా ఉన్నాయా తేల్చాలంటే మొదటగా పిల్లల వైద్యులకు చూపించాలి. ఏడీహెచ్‌డీ నిర్ధారించడానికి కొన్ని ప్రమాణాలు పాటిస్తారు. కొన్ని లక్షణాలు ఉన్నంత మాత్రాన ఏడీహెచ్‌డీ ఉన్నట్టు కాదు. డిస్లెక్సియా (నేర్చుకోవడంలో ఇబ్బంది), థైరాయిడ్, మరికొన్ని రకాల వ్యాధులు ఉన్నవారికి కూడా ఈ లక్షణాలు ఉంటాయి. కాబట్టి మీ అబ్బాయి



సమస్య ఏడీహెచ్‌డీ వల్లనా, మరేదైనా అయ్యుంటుందా? అనేది మొదటగా నిర్ధారించాలి. దీనికంటే ముందుగా మీ పిల్లవాడిని సురక్షితమైన ప్రదేశంలోనే ఉంచాలి. వాళ్ల చర్యల వల్ల గాయపడే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ఇతర పిల్లలతో తీవ్రంగా గొడవపడతారు. గాయపరుస్తారు. కాబట్టి టీచర్లకు, తోటి విద్యార్థులకు కూడా విషయాన్ని అర్థమయ్యేలా ముందే చెప్పాలి. డాక్టర్ చెప్పిన పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ, సరైన వైద్యం చేయిస్తే ఏడీహెచ్‌డీని అదుపు చేయవచ్చు.

### దేశంలో సెమీ కండక్టర్ల మార్కెట్


## దూకుడు.. ఆరేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం



మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ శరవేగంతో పరుగులు తీస్తోంది. ఈ రంగం తనమైన ముద్ర వేసుకుంటూ ప్రగతి పథంలో పయనిస్తోంది. దీని వల్ల ప్రపంచంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు రావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. అలాగే విదేశాల నుంచి సెమీ కండక్టర్లను దిగుమతి చేసుకునే బాధ కూడా తప్పింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి సెమీ కండక్టర్ మార్కెట్ 103.4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీ కండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) ఇటీవల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ రూ.52 బిలియన్ల డాలర్లుగా ఉంది. ఈ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2030 నాటికి 103.4 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆరేళ్లలోనే రెట్టింపు ప్రగతి సాధిస్తుందని లెక్కలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే ఇది వందశాతం నిజమేనని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ విపరీతంగా పెరిగింది. ప్రజలకు అవసరమైన అనేక వస్తువులు మార్కెట్ లోకి వస్తున్నాయి. వాటిలో ఎలక్ట్రానిక్ వస్తువులు చాలా ముఖ్యమైనది. వీటి తయారీలో సెమీ కండక్టర్లను వినియోగిస్తారు. మన ఇంటిలో వాడే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువులోనూ ఇవి తప్పనిసరిగా ఉంటాయి. సెమీ కండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అనేక కీలక రంగాలను వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇక్కడ తయారు చేసిన చిప్ లను అనేక ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో వాడతారు. మొబైల్ హ్యాండ్ సెట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), టెలి కమ్యూనికేషన్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డిఫెన్స్ తదితర రంగాలలో వీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఐటీ, పారిశ్రామిక అప్లికేషన్ల ద్వారా సెమీ కండక్టర్ పరిశ్రమకు దాదాపు 70 శాతం ఆదాయం వస్తోంది. ఐఈఎస్ఏ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ ఫ్యాబ్ లు, ఓఎస్ఏటీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెరిగిన ఆర్ అండ్ డీ పెట్టుబడులు, సహకార పరిశ్రమల చొరవతో భారత సెమీ కండక్టర్ పరిశ్రమ ప్రగతి పథంలో పరుగులు తీస్తోందన్నారు. ఐఈఎస్ఏ చైర్మన్ వి.వీరప్పన్ మాట్లాడుతూ ఈ పరిశ్రమ మార్కెట్ 2030 నాటికి 13 శాతం సీఏజీఆర్ (కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు) కు చేరుకుంటుందన్నారు. మనం వినియోగించే అనేక వస్తువులలో సెమీ కండక్టర్లు కీలకంగా ఉంటాయి. త్రీడీ ప్రింటింగ్ మెషీన్లు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల నుంచి ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లలోని ఉష్ణోగ్రతల సెన్సార్లు, బ్యాంకు ఏటీఎంలు, కంప్యూటర్, కాలిక్యులేటర్, స్సోలార్ ప్లేట్లు.. ఇలా అనేక వాటిలో వీటి అవసరం ఉంటుంది.

### ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై అత్యధిక

## వడ్డీ.. సీనియర్ సిటిజన్లకు పండగే..!




వివిధ బ్యాంకులు అమలు చేసే ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్ డీ) పథకాలకు ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. కాలానుగుణంగా ఎన్ని పెట్టుబడి మార్గాలు వచ్చినప్పటికీ వీటికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. నిర్ణీత కాలానికి అసలుతో కలిపి వడ్డీ పొందడం, మార్కెట్ రిస్కులతో సంబంధం లేకుండా రాబడి రావడంతో వీటిలో డబ్బులను ఎక్కువ మంది ఇన్వెస్ట్ చేస్తారు. అలాగే సీనియర్ సిటిజన్లు తమ డబ్బులను వీటిలోనే పెట్టుబడి పెడతారు. సాధారణ ఖాతాదారులతో పోల్చితే వీరికి బ్యాంకులు ఎక్కువ వడ్డీని అందిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు 9.5 శాతం వరకూ వడ్డీని అందిస్తున్న బ్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన రెపోరేటును 25 బేసి పాయింట్లకు తగ్గించింది. అంటే 6.50 శాతం నుంచి 6.25 శాతానికి కుదించింది. దీని వల్ల రుణ గ్రహీతలకు ఈఎంఐ భారం నుంచి మినహాయింపు లభిస్తుంది. కానీ ఎఫ్‌డీలలో పెట్టుబడిదారులకు వడ్డీ తగ్గిపోతుంది. రిజర్వ్ బ్యాంకు నిర్ణయం మేరకు బ్యాంకులు త్వరలో తమ ఎఫ్ డీలపై వడ్డీని తగ్గిస్తాయి. ఈ నేపథ్యంలో ముందుగానే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులు పెట్టడం మంచిది. దీనివల్ల ప్రస్తుతం అమలవుతున్న రేట్లను పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఎఫ్ డీలపై అధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకులు ఇవే..

**స్మాల్ ఫైనాన్స్ ?బ్యాంకులు**

యూనియన్ ?స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 1001 రోజుల డిపాజిట్‌కు 9.5 శాతం వడ్డీని లభిస్తుంది.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెండేళ్ల నుంచి మూడేళ్ల వరకూ డిపాజిట్లకు 9.1 శాతం వడ్డీ అమలవుతోంది.

సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల డిపాజిట్లపై 9.1 వడ్డీ ఇస్తున్నారు.

ఈక్విటాస్ బ్యాంకులో 888 రోజులకు 9 శాతం వడ్డీ అమలవుతుంది.

ఈఎస్ఏఎఫ్ బ్యాంకులో (888 రోజులు) 8.88 శాతం, జన ఫైనాన్స్ లో (ఏడాది నుంచి మూడేళ్లు ) 8.75 శాతం, ఉజ్జీవన్ బ్యాంకులో (12 నెలలు) 8.75 శాతం ఇస్తున్నారు.

**ప్రైవేటు రంగ బ్యాంకులు**

బంధన బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్లపై ఏడాదికి 8.55 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు.

డీసీసీ బ్యాంకులో 8.55 శాతం వడ్డీని ఇస్తున్నారు.

ఎస్‌బీఎం బ్యాంకులో 18 నెలల నుంచి రెండేళ్ల కంటే తక్కువ రోజులకు ఎఫ్‌డీలపై 8.75 వడ్డీని ఇస్తున్నారు.

సౌత్ ఇండియన్ బ్యాంకులో 18 నెలల డిపాజిట్లపై 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు.

కర్నాటక బ్యాంకులో 375 రోజులకు 8 శాతం వడ్డీ పొందవచ్చు.

**ప్రభుత్వ బ్యాంకులు**

బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సిస్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులలో ఎఫ్ డీ లపై 7.80 శాతం వడ్డీని పొందవచ్చు.

బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 7.95 శాతం వడ్డీని అమలు చేస్తు?న్నారు.

పంజాబ్, సింధ్ బ్యాంకులలో 7.95 శాతం వడ్డీని పొందవచ్చు.

కెనరా బ్యాంకులో 7.90 శాతం ఇస్తున్నారు.

### ఆ ఒక్క బటన్ నొక్కితే బ్యాంకు

## ఖాతా ఖాళీ.. సైబర్ నేరగాళ్ల కొత్త స్కామ్




ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవీఆర్)ను బ్యాంకులు, టెలికాం ప్రొవైడర్లు, కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్లు ఉపయోగిస్తాయి. వాయిస్ కమాండెంట్, కీప్యాడ్ ఇన్ పుట్ లను ఉపయోగించి సేవలను అందజేస్తాయి. ఇంగ్లిష్ కోసం 1, బ్యాలెన్స్ విచారణ కోసం 2 నొక్కండి అని వినిపించేవి ఈ కోవలోకే వస్తాయి. దీన్నే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. దీని ద్వారా ప్రజలను మోసం చేసి లక్షలు దోచుకుంటున్నారు. ఇటీవల బెంగళూరుకు చెందిన ఒక మహిళకు ఎస్ బీఐ బ్యాంక్ ఐవీఆర్ సిస్టమ్‌ను అనుకరించే ఆటోమేటెడ్ ఫోన్ కాల్ వచ్చింది. ఆమెకు ఎస్బీఐలో ఖాతా ఉండడంతో దానికి స్పందించింది. ఆమె ఖాతాను నుంచి రూ.2 లక్షలు బదిలీ అయ్యాయని, వాటిని ఆపాలంటే నిర్దిష్ట సూచనలు పాటించాలని దాని స్సారాంశం. ఆ ఐవీఆర్ కాల్ ను నమ్మిన ఆ మహిళ అలాగే పలు కీలు నొక్కింది. వెంటనే రూ.2 లక్షలు డ్రా చేయబడ్డాయంటూ ఆమెకు సెల్ కు మెసేజ్ వచ్చింది. అనంతరం బాధితురాలు జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు వివరించగా, అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఇదే విధంగా శ్రీ విజయ పురం డాలీగంజ్‌కు చెందిన వ్యక్తి సుమారు రూ.80 వేలు పోగొట్టుకున్నాడు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి అతని మొబైల్ నెట్‌వర్క్ సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరిస్తూ 2024 సెప్టెంబర్ లో అతడికి హెచ్చరిక వచ్చింది. ఆ కాల్ సమయంలో 9 నొక్కాలని అతనికి సూచించారు. అలాగే ముంబైలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఆయన ఆధార్, ఫోన్ నంబర్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. సైబర్‌క్రైమ్ అధికారినంటూ మరో వ్యక్తి మాట్లాడారు. వారు చెప్పిన సూచనలను అనుసరించి బాధితుడు డబ్బును పోగొట్టుకున్నాడు. ఐవీఆర్ సిస్టమ్ మాదిరిగా స్కామర్లు నకిలీ వాటిని తయారు చేస్తున్నారు. వాటిలో బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, కార్డు నంబర్లను నమోదు చేసేలా ప్రజలను మోసం చేస్తారు. ఈ కాల్స్ చట్టబద్ధంగా కనిపించే నంబర్ నుంచి వచ్చినట్లు ఉంటుంది. కొన్నిసార్లు ఆర్థిక సంస్థ, ప్రభుత్వ ఏజెన్సీ అధికారిక నంబర్‌తో కూడా సరిపోతుంది. ఈ ఆటోమేటెడ్ వాయిస్ నిజమైన ఐవీఆర్ సిస్టమ్ మాదిరిగానే ఉంటుంది.

## ఆపిల్ ఐఫోన్ల ఎగుమతుల్లో భారీ రికార్డు..

## ఎన్ని కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే..?



ఆపిల్ ఐఫోన్ ను ఇష్టపడని వారు ప్రపంచంలో ఎవ్వరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. దీని ధర ఎక్కువైనప్పటికీ అమ్మకాలు విపరీతంగా పెరుగుతుండమే దీనికి కారణమని చెప్పవచ్చు. పెరుగుతున్న సాంకేతిక ఆధారంగా ఆపిల్ కంపెనీ అనేక ఫీచర్లతో ఐఫోన్లను విడుదల చేస్తోంది. ఇదిలా ఉండగా, మన దేశం నుంచి ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో జరిగింది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. ఐఫోన్ల ఎగుమతుల్లో మన దేశం ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై25)లోని మొదటి పది నెలల్లోనే వాటి విలువ ఒక ట్రిలియన్ దాటింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి ఘనత సాధించడం ఆపిల్ కంపెనీకి ఇదే మొదటిసారి. మొత్తానికి లెక్కిస్తే మన దేశం నుంచి ఆపిల్ ఎగుమతులు 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య 31 శాతం ఎదుగుదలను నమోదు చేశాయి. వాటి విలువ సుమారు రూ.76 వేల కోట్లకు చేరుకుంది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరగడం విశేషం. భారత దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులు పెరగడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఐఫోన్లను అసెంబుల్ చేసే ఫాక్స్ కాన్, టాటా ఎలక్ట్రానిక్స్, పెగాట్రాన్ సంస్థలతో ఆపిల్ భాగస్వామ్యం కావడం ముఖ్య కారణం. 2024 డిసెంబర్ లో రూ.14 వేల కోట్ల ఉత్పత్తి జరగ్గా, తర్వాత నెల అయిన జనవరిలో రూ.19 వేల కోట్లకు ఆ విలువ పెరగడం విశేషమే. ఆపిల్ ఫోన్ల ఎగుమతుల్లో 2024 అక్టోబర్ నుంచి గణనీయమైన పెరుగుదల నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్ 16 విడుదల అయినప్పటికీ నుంచి ఆదరణ పెరిగింది. ఆ ఫోన్ ను మన దేశంలో కూడా తయారు చేశారు. అప్పటి నుంచి ఎగుమతులు నిలకడగా పెరుగుతూ రూ.10 వేల కోట్ల కు చేరాయి. దీంతో 2025 ఆర్థిక సంవత్సరంలోని మొదటి పది నెలల్లోనే రికార్డు స్థాయిలో ఒక ట్రిలియన్ విలువైన ఎగుమతులు జరిగాయి. ఉత్పత్తి %-% సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం తోనే మన దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. ఆపిల్ కంపెనీ తన చైన్ ను చైనా నుంచి దూరంగా విస్తరణ చేసింది. ఫలితంగా మన దేశానికి ప్రాధాన్యం లభించింది. ఆ పథకం కారణంగానే ప్రపంచంలోని టెక్ దిగ్గజాలు చైనా నుంచి మన దేశానికి తరలివచ్చాయి. ఇక్కడి నుంచి ఎగుమతులు విపరీతంగా పెరగడానికి కారణమైంది. స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లో మన దేశం 2015లో 167 ర్యాంకులో ఉండేది. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండు అతి పెద్ద ఎగుమతిదారుగా మారింది.

### స్టాక్ మార్కెట్ ధమాల్ 5 రోజుల్లో

## రూ.17.76 లక్షల కోట్లు హాంఫట్




ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాలు చవిచూశాయి. దలాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్ 5 రోజుల్లో తన మెరుపును పూర్తిగా కోల్పోయింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 3 శాతానికి పైగా క్షీణించాయి. మంగళవారం(ఫిబ్రవరి 11)న రెండు సూచీలు ఒకటిన్నర శాతం క్షీణతను చవి చూశాయి. మంగళవారం మార్కెట్ ముగిసేలోపు పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లు, ఫిబ్రవరి 4 నుండి రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత జనవరిలో కంటే ఎక్కువగా కనిపించింది. ఫిబ్రవరి నెలలో సగం కూడా గడిచిపోలేదు. ఇప్పటికే 2,400 పాయింట్లకు పైగా క్షీణత కనిపించింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత ఎందుకు కనిపిస్తోంది? కాబట్టి దీనికి సమాధానం ట్రంప్ బెదిరింపులే అంటున్నారు ఆర్థిక నిపుణులు. ట్రంప్ మొత్తం ప్రపంచానికి సుంకాల భయాన్ని చూపించి భయపెడుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశం కూడా దీనికి అతీతం కాదు. ట్రంప్ ఇటీవల స్టీల్, అల్యూమినియంపై 25 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని కారణంగా స్టాక్ మార్కెట్ వేగంగా క్రిందికి కదులుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టాక్ మార్కెట్ నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య సమావేశంపై కన్నేసి ఉంచుతుంది. దానిలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయి? ఆ తరువాత, స్టాక్ మార్కెట్ కదలికలో కొంత మార్పు సాధ్యమే అనిపిస్తుంది..!

**సెన్సెక్స్‌లో భారీ పతనం...**

మంగళవారం స్టాక్ మార్కెట్లో భారీ క్షీణత కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ సెన్సెక్స్ ట్రేడింగ్ సెషన్‌లో 1,281.21 పాయింట్లు పడిపోయి, ఒక రోజు కనిష్ట స్థాయి 76,030.59 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు సెన్సెక్స్ 77,311.80 పాయింట్ల వద్ద ముగిసింది. ప్రస్తుతం, అంటే మధ్యాహ్నం 2.15 గంటలకు, 1,116 పాయింట్ల క్షీణతతో 76,195.89 వద్ద ట్రేడవుతోంది. ప్రత్యేకత ఏమిటంటే ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది.

**నిఫ్టీ కూడా క్రాష్..!**

మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక నిఫ్టీ కూడా నష్టాల్లో కూరుకుపోతోంది. ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ 394.95 పాయింట్లు తగ్గి 22,986.65 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు నిఫ్టీ 23,381.60 పాయింట్ల వద్ద ముగిసింది. మధ్యాహ్నం 2:15 గంటలకు నిఫ్టీ 362 పాయింట్ల లాభంతో 23,019.80 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో నిఫ్టీ మరింత క్షీణించవచ్చు. నిఫ్టీలో ఈ క్షీణత 5 రోజులుగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 4 నుండి, నిఫ్టీ నిరంతరం నేల చూపులు చూస్తోంది. ఈ కాలంలో నిఫ్టీ 3.17 శాతం పడిపోయింది. నిఫ్టీ డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న అది 23,739.25 పాయింట్ల వద్ద ముగిసింది. దీని అర్థం నిఫ్టీ 752.6 పాయింట్లు క్షీణించింది. ఇది మరింత కొనసాగే అవకాశం ఉంది.

**పెట్టుబడిదారులకు భారీ నష్టం..!**

స్టాక్ మార్కెట్ పతనం కారణంగా, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూశారు. పెట్టుబడిదారుల నష్టం %దీూజు% మార్కెట్ క్యాప్ పెరుగుదల లేదా తగ్గుదలపై ఆధారపడి ఉంటుంది. ఒక రోజు ముందు, %దీూజు% మార్కెట్ క్యాప్ రూ. 4,17,82,573.79 కోట్లుగా ఉంది. ట్రేడింగ్ సెషన్‌లో ఇది రూ.407 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. అంటే ప్రస్తుత ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఫిబ్రవరి 4 తర్వాత కాలం గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు 5 ట్రేడింగ్ సెషన్లలో ఇంకా పెద్ద నష్టాలను చవిచూశారు. బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,25,50,826.11 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.

## సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్ల

## ప్రయాణం.. ఈ ఓలా ఎలక్ట్రిక్ బైక్ రేంజే వేరు



ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్ లో ఓలా కంపెనీ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అనేక రకాల మోడళ్లను విడుదల చూస్తూ కస్టమర్లకు బాగా దగ్గరైంది. లేటెస్ట్ టెక్నాలజీతో, ఆకట్టుకునే లుక్ తో, అందుబాటులో ధరలో వాహనాలు అందించడం ఈ కంపెనీ ప్రత్యేకత. సాధారణంగా ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు అధికంగా విడుదలవుతున్నాయి. అయితే బైక్ లు కావాలనే కోరుకునే వారికి కొంచె నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అలాంటి వారి కోసం రోడ్ స్టర్ పేరుతో ఎలక్ట్రిక్ బైక్ లను ఓలా విడుదల చేసింది. వాటి ప్రత్యేకతలు, ధర వివరాలను తెలుసుకుందాం. ఓలా కంపెనీ నుంచి రోడ్ స్టర్ ఎక్స్, రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ అనే పేర్లతో ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు విడుదలయ్యాయి. ఈ రెండు వాహనాలు మంచి లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. ఇవి వేర్వేరు బ్యాటరీ ప్యాక్ లలో లభ్యమవుతున్నాయి. వీటి ప్రారంభ ధరను రూ.89,999గా నిర్ణయించారు. ఇప్పటికే బుక్కింగ్ లు మొదలు కాగా, వచ్చే నెల నుంచి డెలివరీలు ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ప్రతి వాహనంపై రూ.15 వేల తగ్గింపును ఓలా ప్రకటించింది. ఈ కథనంలో తెలిపిన ధరకంటే రూ.15 వేలకు తక్కువగా కొనుగోలు చేయవచ్చు.

**రోడ్ స్టర్ ఎక్స్**

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ మోడల్ మూడు రకాల బ్యాటరీ ప్యాక్ లలో లభిస్తోంది. వీటిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే బేస్ వేరియంట్ ధరను రూ.89,999గా నిర్ణయించారు. పూర్తి సింగిల్ చార్జింగ్ తో దాదాపు 144 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు 105 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పరుగులు తీస్తుంది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన వేరియంట్ రూ.99,999కు అందుబాటులో ఉంది. దీని టాప్ స్పీడ్ గంటకు 125 కిలోమీటర్లు. సింగిల్ చార్జింగ్ తో గరిష్టంగా 201 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999 పలుకుతోంది. సింగిల్ చార్జింగ్ తో 259 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు 125 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ మూడు వేరియంట్లు ఓలా మూవ్ ఓఎస్5తో పనిచేస్తాయి. వీటిలో 4.3 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ అమర్చారు. స్పోర్ట్స్, నార్మల్, ఎకో అనే మూడు మోడళ్లు ఉన్నాయి. ఏబీఎస్, డిస్క్ బ్రేకులు వంటి సదుపాయాలు ఉన్నాయి.

**రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్**

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ మోడల్ బైక్ రెండు రకాల బ్యాటరీ వేరియంట్లలో తీసుకువచ్చారు. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999గా ఉంది. సింగిల్ చార్జింగ్ పై 259 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 9.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే వేరియంట్ ధరను రూ.1,69,999గా నిర్ణయించారు. సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్లు రేంజ్ వస్తుంది. గంటలకు 125 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. సిరామిక్ వైట్, ఫైన్ గ్రీన్, ఇండస్ట్రియల్ సిల్వర్, స్టెల్లర్ బ్ల్యూ, అంతా సైట్ తదితర రంగుల్లో లభిస్తాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332